# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 178 సోమవారం 09- 03 - 2026 పేజిలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



**ముఖ్య ప్రకటనలు**

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.
ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


# నిజమైన ఫైనాన్స్ మినిస్టర్లు మహిళలే



**అమరావతి, మార్చి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కష్టానికి, ప్రేమకు, సహనానికి స్త్రీలు ప్రతిరూపమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. స్త్రీలను పూజించే చోట సంతోషానికి, సంపదకు లోటు ఉండదని పేర్కొన్నారు. స్త్రీలను ఉన్నతస్థాయికి చేర్చేందుకు అన్నిమార్గాలు అన్వేషిస్తున్నామని తెలిపారు. ఏపీలో ముగ్గురు మహిళా మంత్రులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. రాజధాని అమరావతిలో రాష్ట్రస్థాయి మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సీఎం చంద్రబాబు, మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి కందుల దుర్గేశ్ హాజరయ్యారు. చంద్రబాబు సమక్షంలో 36 ఎంవోయూలపై సంతకాలు చేశారు. డ్వాక్రా ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ కల్పనకు చర్యలు చేపట్టారు. ఇందుకు సంబంధించిన స్వయంబ్రాండ్ పేరు, లోగో ఆవిష్కరించారు. అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**శక్తివంతమైన మహిళలు..**

సాధారణ మహిళ శక్తివంతమైన మహిళలుగా తయారవుతున్నారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మహిళల విజయగాథలు చూస్తే తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఇంటిని సమర్థంగా నిర్వహించడంలో మహిళలు చాలా బాగా పనిచేస్తారని కొనియాడారు. ఇంటిలో నిజమైన ఆర్థిక మంత్రులు మహిళలేనని చెప్పుకొచ్చారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ దేశానికే ఆర్థిక మంత్రిగా ఉంటూ సమర్థంగా దేశాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని కొనియాడారు. త్వరలో ఏపీ హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా మహిళ వస్తున్నారని చెప్పుకొచ్చారు. తాను ఎప్పుడూ మహిళా పక్షపాతినేనని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, తాను, పవన్ కల్యాణ్ అంతా మహిళా అభ్యున్నతికే పనిచేస్తున్నామని తెలిపారు.

**జగన్ హయాంలో విధ్వంసం..**

జగన్ హయాంలోని ఐదేళ్లలో ఏపీ విధ్వంసమైందని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. ఏపీ పున:నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఆడవారికి ఆస్తిలో సమాన హక్కు ఇచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని ఉద్ఘాటించారు. మహిళా విశ్వవిద్యాలయం తీసుకురావడం, స్థానిక సంస్థల్లో 8 శాతం మహిళలకు రిజర్వేషన్లను ఎన్టీఆర్ తీసుకొచ్చారని ప్రస్తావించారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు వస్తున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే అయి చట్టసభల్లో సమర్థవంతంగా పనిచేసేందుకు మహిళలకు మంచి అవకాశాలు వస్తున్నాయని వివరించారు. మగవారి కంటే ఎక్కువగా ఆదాయాన్ని మహిళలే సంపాదిస్తున్నారని తెలిపారు. 1997లో ఆడపిల్లల సంరక్షణ పథకాన్ని ప్రారంభించి.. ఆడబిడ్డల పేరిట రూ.5వేలు డిపాజిట్ చేశామని గుర్తు చేశారు. 8, 9, 10 తరగతులు చదివే ఆడపిల్లలకు సైకిళ్లు పంపిణీ చేసి ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. మహిళల అభ్యున్నతి కోసం డ్వాక్రా సంఘాల ఏర్పాటుకు పునాది వేసింది తానేనని తెలిపారు. కుటుంబంలో మహిళలకు నాయకత్వం ఇచ్చేలా అనేక చర్యలు తీసుకున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.




## సమాజ ప్రగతిలో మహిళల పాత్ర కీలకం:

**అమరావతి, మార్చి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సమాజ ప్రగతిలో భాగస్వాములైన మహిళలందరికీ ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత'అంతర్జాతీయ మహిళా దినోత్సవ' శుభాకాంక్షలు తెలిపారు. అమరావతి వేదికగా ఈరోజు (ఆదివారం) మీడియాతో మాట్లాడారు. మహిళా శక్తికి సాటిలేదని.. ప్రతి అడుగులో ధైర్యం, ప్రతి సంకల్పంలో దృఢత్వం వెలకట్టలేనివని వ్యాఖ్యానించారు. సమాజ ప్రగతిలో మహిళల పాత్ర కీలకమే కాదని, అది అద్భుతమైన మార్పుకు నాందని ఉద్ఘాటించారు.

**ఆడబిడ్డల కలలు సాకారమయ్యే దిశగా అడుగులు..**

మన ఆడబిడ్డల భద్రత, గౌరవం, సాధికారత కోసం నిరంతరం శ్రమిస్తూ, వారి కలలు సాకారమయ్యే దిశగా అడుగులు వేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేద్దాం.. నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుదామని పిలుపునిచ్చారు. కుటుంబంలో మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే.. ఆ కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు. మహిళా దినోత్సవ వేళ మహిళ ఆరోగ్యభద్రతే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హెచ్‌పీవీ వ్యాక్సిన్‌లు ఉచితంగా అందిస్తున్నారని వివరించారు.

**మహిళా ఆరోగ్యభద్రతే లక్ష్యం..**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌ను

2లో



## మమతా ప్రభుత్వాన్ని దేశం క్షమించదు:

**న్యూఢిల్లీ, మార్చి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమ బెంగాల్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై ప్రధాని మోదీ మండిపడ్డారు. రాష్ట్రపతి ముర్మును మమతా ప్రభుత్వం అవమానించిందన్నారు. మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని దేశంతోపాటు నారీ శక్తి క్షమించదని ఆయన స్పష్టం చేశారు. దేశంలో అత్యున్నతమైన రాజ్యాంగ పదవిలో ఉన్న ఆమెను ఈ విధంగా అవమానించిందంటూ ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. పశ్చిమ బెంగాల్‌లో శనివారం తన పర్యటన సందర్భంగా మమతా ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై రాష్ట్రపతి ముర్ము అసంతృప్తి వ్యక్తం చేశారన్నారు.

న్యూఢిల్లీ, మార్చి 08: పశ్చిమ బెంగాల్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై ప్రధాని మోదీ మండిపడ్డారు. రాష్ట్రపతి ముర్మును మమతా ప్రభుత్వం అవమానించిందన్నారు. మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని దేశంతోపాటు నారీ శక్తి క్షమించదని ఆయన స్పష్టం చేశారు. దేశంలో అత్యున్నతమైన రాజ్యాంగ పదవిలో ఉన్న ఆమెను ఈ విధంగా అవమానించిందంటూ ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. పశ్చిమ బెంగాల్‌లో శనివారం తన పర్యటన సందర్భంగా మమతా ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై రాష్ట్రపతి ముర్ము అసంతృప్తి వ్యక్తం చేశారన్నారు.

## ఏపీలో పలుచోట్ల రెస్టారెంట్లపై ఐటీ దాడులు..




**అమరావతి, మార్చి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో రెస్టారెంట్లపై ఐటీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. రాజమండ్రి, నెల్లూరు, విశాఖపట్నం ప్రాంతాల్లోని పలు రెస్టారెంట్లలో ఐటీ సోదాలు చేపట్టారు. ట్యాక్స్ కట్టకుండా బిల్లులు ఎగ్గొడుతున్నారని ఈ రెస్టారెంట్ల, హోటళ్ల యాజమాన్యాలపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో

2లో




## ఇరాన్‌లో భయానక దృశ్యాలు

**ఇంటర్నెట్ డెస్క్:** ఇరాన్‌లో ఇంధన నిల్వ కేంద్రాలే లక్ష్యంగా శనివారం రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. టెహ్రాన్‌తో పాటు సమీపంలోని కరాజ్ ప్రాంతాన్నీ టార్గెట్ చేసింది. ఈ దాడి అనంతర దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇది యుద్ధమా? లేక ప్రళయమా? అంటూ నెటిజన్లు వీడియోలను చూసి నోరెళ్లబెడుతున్నారు. ఇజ్రాయెల్ దాడులతో భారీ విధ్వంసం జరిగింది. ఇంధన నిల్వ కేంద్రాల్లో భారీ ఎత్తున అగ్నికీలలు ఎగసిపడ్డాయి. అంత రాత్రివేళ కూడా అగ్నికీలల కాంతిలో దట్టమైన పొగ కనుచూపు మేర అంతా వ్యాపిస్తూ భయానక దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. సమీపంలోని రహదారులపై ప్రయాణించిన అనేక మంది ఈ దృశ్యాలను రికార్డు చేసి నెట్టింట పంచుకున్నారు. అగ్ని జ్వాలలు నగర వీధులను కబళిస్తున్నట్టుగా ఆ దృశ్యాలు కనిపించాయని స్థానికులు వ్యాఖ్యానించారు. ఈ వీడియోలు ప్రస్తుతం నెట్టింట కలకలం రేపుతున్నాయి. దాడుల తరువాత నగరంపై వర్షం పడిందని, చమురు, దుమ్మూధూళి కలగలిసిన నీటి బిందువులు నల్లగా కనిపించాయని అంతర్జాతీయ మీడియా రిపోర్టర్ ఒకరు వ్యాఖ్యానించారు. టెహ్రాన్, చుట్టు పక్కల ప్రాంతాల్లోని ఐదు ఇంధన నిల్వ కేంద్రాలపై ఈ దాడులు జరిగాయి.

2లో

## మహిళలందరికి శతకోటి వందనాలు



**అమరావతి, మార్చి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మహిళలందరికీ ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 'అంతర్జాతీయ మహిళా దినోత్సవ' శుభాకాంక్షలు తెలిపారు. మహిళల గౌరవం, సాధికారత, సమానత్వం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేసే ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు లోకేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు.

**ఈ సృష్టి మీది..**

'అమ్మా! నీవు ఆకాశంలో సగం కాదమ్మా! నింగీ నేలా నీవేనమ్మా! ఈ సృష్టి మీది. మా జన్మ మీది. అమ్మ జన్మనిస్తే.. జీవితాంతమూ అమ్మమ్మ, నాన్నమ్మ, అక్కా, చెల్లి, భార్య, అత్త, పెద్దమ్మ, పిన్ని, వదిన, మరదలి రూపంలో మనల్ని కంటికి రెప్పలా కాచే మాతృమూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు. మహిళల్ని గౌరవించాలనే గొప్ప నైతిక విలువలను నా తల్లి ఉగ్గుపాలతోనే నేర్పింది. నా తాత నందమూరి తారక రామారావు

2లో

## రాష్ట్రపతి గౌరవించాలి




**అమరావతి, మార్చి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనలో చోటు చేసుకున్న పరిణామాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ట్విట్టర్(ఎక్స్) వేదికగా సీఎం ట్వీట్ పెట్టారు. ఇంటర్ నేషనల్ సంతాల్

2లో

# ఇరాన్‌లో భయానక దృశ్యాలు

టెహ్రాన్‌లోని అగ్నిమాపక సిబ్బంది రాత్రంతా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారట. ఈ ఘటన కారణంగా ఇంధన రవాణా తాత్కాలికంగా నిలిచిపోయిందట. ఏమేరకు నష్టం జరిగిందనే విషయాన్ని అధికారులు తెలుసుకుంటున్నారు. ఇజ్రాయెల్ దాడులు చేసిందని చెప్పిన ఇరాన్ తమ ఇంధన నిల్వలకు మాత్రం ఎలాంటి ఢోకా లేదని పేర్కొంది. ఇక ఈ ఉదంతంపై ఇజ్రాయెల్ కూడా స్పందించింది. ఇవి హెచ్చరికగా చేసిన దాడులు మాత్రమేనని చెప్పింది. ఇరాన్ సుప్రీం లీడర్ తరువాత నాయకుడి ఎన్నికల ప్రక్రియలో పాలు పంచుకునే వారిపై దాడి తప్పదని హెచ్చరించింది.

## ఏపీలో పలుచోట్ల రెస్టారెంట్లపై ఐటీ దాడులు..

ఆదివారం ఆకస్మిక ఐటీ దాడులు జరిగాయి. ఈ క్రమంలో కంప్యూటర్ డేటాను ఐటీ అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రధానంగా ఆన్‌లైన్ పేమెంట్స్, డిజిటల్ డేటాను పరిశీలిస్తున్నారు. ఇటీవల రూ. 70వేల కోట్ల అమ్మకాల డిజిటల్ రికార్డులను పలు హోటళ్లు, రెస్టారెంట్ల యజమానులు తొలగించారని సమాచారం. ఈ క్రమంలో కీలక ఆధారాలని ఆదాయపన్ను శాఖ అధికారులు సేకరిస్తున్నారు. ఇటీవల నెల్లూరులోని శ్రీ వెంగమాంబ పంజాబీ ఫ్యామిలీ దాబాపై ఐటీ అధికారులు దాడులు చేశారు. కీలక ఆధారాలు సేకరించి, పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. అదే తరహాలో పన్ను ఎగ్గొడుతున్న సంస్థలని ఆదాయ పన్ను శాఖ అధికారులు గుర్తిస్తున్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారు.

# రాష్ట్రపతి గౌరవించాలి

కార్యక్రమానికి వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఎందుకు ప్రోటోకాల్ కల్పించలేదని ప్రశ్నించారు. ముర్ము తన పర్యటనలో ఆ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. ఈ ఘటన దురదృష్టకరమని... రాష్ట్రపతి పదవిని అవమానించేలా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం వ్యవహరించడం తనకు బాధకలిగించిందని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వమైనా రాష్ట్రపతి పట్ల అత్యంత గౌరవ, మర్యాదలతో మెలగాల్సి ఉందని సూచించారు. రాజ్యాంగ సంస్థలు రాజకీయాలకు అతీతంగా ఉంటాయని, వాటి పవిత్రతను కాపాడుకోవడం సమష్టి విధి అంటూ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## సీరియళ్లు, వెబ్ సిరీస్‌లలో మహిళలను కించపరచకూడదు: మంత్రి నారా లోకేశ్

తెలుగింటి ఆడపడుచులకు అన్న అయి ఆస్తిహక్కు ఇచ్చారు. నా తండ్రి మహిళా సాధికారతకు స్వయంశక్తి సంఘాలను ఆరంభించారు. ఇంటికొక మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేసే ప్రణాళికలు అమలు చేస్తున్నారు. స్త్రీశక్తి, తల్లికి వందనం పథకాలు మహిళామణులకు మా కూటమి ప్రభుత్వం ఇచ్చిన గౌరవం. మహిళలను గౌరవించేలా పిల్లలు ఎదగాలని నైతిక విలువల సలహాదారులుగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును నియమించాం. వారి దిశానిర్దేశంలో నైతిక విలువలు పాఠ్యాంశాలుగా ప్రవేశపెట్టాం. పాఠ్యపుస్తకాలలో ఎక్కడ స్త్రీ, పురుషుల చిత్రాలున్నా.. వారిద్దరూ సమానంగా ఉన్న ఫొటోలనే వేశాం. ఆడపిల్లలుగా ఏడవొద్దు, గాజులు తొడుక్కోలేదు, చీర - గాజులు పంపిస్తా వంటి మాటలు ఎవరు మాట్లాడినా తప్పు అని చెబుతాను. సినిమాలు, సీరియళ్లు, వెబ్ సిరీస్‌లలో మహిళలను కించపరిచే భాష, సన్నివేశాలు ఉండకూడదని పోరాడుతున్నాను. అన్నిరంగాల్లో దూసుకుపోతోన్న మహిళామూర్తుల శక్తికి, సహనానికి, అనురాగానికి శతకోటి వందనాలు' అని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## సమాజ ప్రగతిలో మహిళల పాత్ర కీలకం: హోంమంత్రి అనిత

ప్రతి గ్రామానికి చేరేలా కృషి చేస్తున్నారని వెల్లడించారు. మహిళా దినోత్సవ వేళ మహిళలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పని ఒత్తిడిలో పడి, మహిళలు వారి ఆరోగ్యం గురించి పట్టించుకోవడం లేదన్నారు. మహిళలు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు. మహిళల ఆరోగ్యానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పుకొచ్చారు. ఈ మహిళా దినోత్సవం రోజు, ప్రతీ మహిళ తన ఆరోగ్యమే మహాభాగ్యమని భావించాలని అన్నారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం కృషి చేయాలని హోంమంత్రి అనిత సూచించారు.

## విద్యుత్ షాక్‌తో ఇద్దరి మృతి.. మరొకరికి గాయాలు



**మదనపల్లి, మార్చి 08:** జిల్లాలోని కురబలకోట మండలం ముదివేడులో విషాదం నెలకొంది. విద్యుత్ షాక్‌తో ఇద్దరు మృతి చెందారు. మరో బాలిక తీవ్రంగా గాయపడింది. బాలికను మదనపల్లి జిల్లా ఆసుపత్రికి పోలీసులు తరలించారు. మరణించిన రెండు మృతదేహాలను సైతం జిల్లా ఆసుపత్రికి పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముదివేడులో జాతర జరుగుతుంది. ఈ జాతరలో పాల్గొనేందుకు రెడ్డివారిపల్లి గ్రామంలోని తమ బంధువుల ఇంటికి వచ్చారు. వారిలో ఇద్దరికి విద్యుత్ షాక్ కొట్టింది. వారిని రక్షించేందుకు మరో బాలిక ప్రయత్నించింది. ఈ ఘటన ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. దీంతో ఇద్దరు బాలికలు అక్కడికక్కడే మరణించగా.. మరో బాలిక తీవ్రంగా గాయపడింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించడంతో.. ఆయా కుటుంబాల్లో బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు.





**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి రూరల్ మండలం లక్కరాజు గార్లపాడు గ్రామం నందు. శ్రీ పంచ పట్టాభి రామస్వామి శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశి విశ్వేశ్వర స్వామి వారి దేవాలయలా శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని.స్వామి వారిని దర్శించుకుని. ప్రత్యేక పూజలో పాల్గొన్న.శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు మరియు పెదకూరపాడు శాసనసభ్యులు శ్రీ భాష్యం ప్రవీణ్ గారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వైభవంగా కనకదుర్గమ్మ మహా కుంభాభిషేకం: మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

**విజయవాడ, మార్చి 8** విజయవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ అమ్మవారి మహా కుంభాభిషేక కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగిందని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇంద్రకీలాద్రిపై పవిత్రమైన కార్యక్రమంలో తాను పాల్గొనటం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ నెల 6వ తేదీన ప్రారంభమైన ఈ మహా కుంభాభిషేకం ముగిసిందని తెలిపారు. ఈ నెల 6,7 తేదీల్లో అన్ని పూజలు నిర్వహించారని వివరించారు. నేడు పవిత్ర జలాలతో విమాన గోపురానికి అభిషేకం చేశారని ప్రస్తావించారు. కంచి పీఠాధిపతులు శంకర్ విజయేంద్ర సరస్వతి స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగిందని తెలిపారు. సనాతన ధర్మ ప్రకారం అన్ని పూజాకార్యక్రమాలు జరిగాయని వెల్లడించారు. మంత్రాలయంలో ప్రత్యేకంగా రెండు గంటలపాటు మూల విరాట్‌కి పూజలు నిర్వహించారని తెలిపారు.

ఆ ఫొటోలు డిలీట్ చేయండి..

భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. నేడు కేవలం అమ్మవారి ముఖ దర్శనం మాత్రమే భక్తులకు అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. అమ్మవారి మహా కుంభాభిషేక కార్యక్రమానికి మొదటి రోజు నుంచి భక్తులు అధికంగా వస్తున్నారని



తెలిపారు. పూజలు జరిగే సమయంలో అమ్మవారిని కొంతమంది సెల్ ఫోన్‌లో వీడియోలు తీశారని.. అది తప్పని.. మీ ఫోన్ నుంచి వేరే వారికి పంపించవద్దని.. ఈ ఫొటోలు ఉంటే వెంటనే డిలీట్ చేయాలని సూచించారు. కుంభాభిషేకం చేసే అదృష్టం అమ్మవారు తనకు కల్పించారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## పెళ్లి మండపంలోకి ప్రియుడి ఎంట్రీ.. పెళ్లి కూతురు ఏం చేసిందంటే.



**ఎన్టీఆర్ జిల్లా, మార్చి 8:** పచ్చటి పెళ్లి మండపంలో ఎవ్వరూ ఊహించని సంఘటన చోటుచేసుకుంది. ప్రియుడి ఎంట్రీతో పెళ్లి కూతురు అక్కడ ఉన్న వారందరికీ షాక్ ఇచ్చింది. పీటలపైనే పెళ్లి ఆగిపోయింది. ఈ సంఘటన ఎన్టీఆర్ జిల్లాలో శుక్రవారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. మైలవరం నియోజకవర్గంలోని వేర్వేరు గ్రామాలకు చెందిన యువతీయువకుడికి పెళ్లి నిశ్చయం అయింది. శుక్రవారం రాత్రి వరుడి ఇంటి దగ్గర పెళ్లి జరుగుతోంది. మరికొన్ని నిమిషాల్లో వరుడు, వధువు మెడలో తాళి కడతాడన్న సమయంలో ఊహించని సంఘటన చోటుచేసుకుంది.వధువు ప్రేమించిన యువకుడు అక్కడికి ఎంట్రీ ఇచ్చాడు. వధువు పెళ్లి పీటల మీద నుంచి లేచి ప్రియుడి దగ్గరకు వచ్చి నిలబడింది. మండపంలో ఒక్కసారిగా కలకలం చెలరేగింది. తనకు ఆ పెళ్లి ఇష్టం లేదని, ప్రియుడే కావాలని వధువు తేల్చి చెప్పింది. దీంతో వరుడి కుటుంబసభ్యులు షాక్ అయ్యారు. యువకుడిపై దాడి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గొడవను ఆపారు. అయితే, యువకుడి కారణంగా పెళ్లి ఆగిపోయింది. వరుడి కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరుడి తల్లిదండ్రులు మాట్లాడుతూ.. 'మాకు ఒక్కడే కొడుకు. వాడి పెళ్లి అత్యంత ఘనంగా చేయాలని అనుకున్నాం. బంధువులతో పాటు ఊరిలో వారందరినీ పిలుచుకున్నాం. 20 లక్షల రూపాయలు ఖర్చు పెట్టాం. బ్రహ్మాండంగా భోజనాలు కూడా పెట్టాం. వేల మంది విందు భోజనం చేశారు. ఇంత జరిగాక పెళ్లి ఆగిపోయింది. అందరి ముందు మా పరువు పోయింది' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

## '5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం':

**అమరావతి, మార్చి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీలో 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇప్పటికి లక్ష మంది మహిళలను మైక్రో, ఎంఎస్ఎంఈ ఎంట్రప్రెన్యూర్లుగా తయారు చేశామని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ చంద్రబాబు ట్వీట్ చేశారు. రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పాటు పడుతుందని చెప్పారు.తెలుగింటి ఆడపడుచులకు, తల్లులకు నా శుభాకాంక్షలు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు ఇవ్వడం నుంచి ప్రారంభమైన మహిళా సాధికారిత ప్రస్థానం ఈనాడు మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేసే విధంగా కొనసాగుతోంది. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, స్త్రీ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, ఎన్టీఆర్ భరోసా వితంతు పింఛన్లు వంటి పథకాలను అమలుచేస్తున్నది. మెగా డీఎస్సీ ద్వారా 7955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు, 993 మహిళలకు కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చాం. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు చేస్తున్నాం.

5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుని... ఇప్పటికి లక్ష మంది మహిళలను మైక్రో, ఎంఎస్ఎంఈ ఎంట్రప్రెన్యూర్లుగా తయారు చేశాం. మహిళల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ.... కేంద్రంతో కలిసి మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ నుండి రక్షణకు ఉచిత వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టాం. మహిళల అభ్యున్నతి, భద్రత, గౌరవం, స్వేచ్ఛ కోసం అవసరమైన అన్ని కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. మహిళా సాధికారత విషయంలో మరిన్ని విజయాలు సాధించేందుకు మీ అందరి సహకారం,




భాగస్వామ్యం కోరుతూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.' అని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఇక రాష్ట్రపతి ముర్ముకు బెంగాల్‌లో చేదు అనుభవం ఎదురైన సంగతి తెలిసిందే. ఆమె బెంగాల్‌లో పర్యటించగా.. మమత ప్రభుత్వం ప్రోటోకాల్‌ను విస్మరించింది. రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏ ఒక్కరూ ఎయిర్‌పోర్టుకు రాలేదు. ఈ నేపథ్యంలో ఈ వివాదంపై తాజాగా చంద్రబాబు ట్విట్టర్ వేదికగా స్పందించారు. రాష్ట్రపతి పడుతున్న వేదనను చూసి తాను తీవ్రంగా విచారిస్తున్నానని అన్నారు. రాష్ట్రపతి మన గణతంత్ర దేశపు అత్యున్నత గౌరవానికి చిహ్నమని, ఆ పదవికి ఎల్లప్పుడూ అత్యున్నత గౌరవం, మర్యాదలు దక్కాలన్నారు. ఒక శక్తివంతమైన ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధమైన సంస్థలు రాజకీయాలకు అతీతంగా ఉండాలని, వాటి పవిత్రతను కాపాడటం మనందరి ఉమ్మడి బాధ్యత అని చంద్రబాబు తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

క్రైం కౌంటర్ గుంటూరు

# పరువు పాయే!

**తెలంగాణలో ఏపీ 'విజయ' బ్రాండ్ నెయ్యి కల్తీ**
**అందులో వెజిటబుల్ ఆయిల్స్, రసాయనాలు**
**గుజరాత్‌లోని డెయిరీలో తయారుచేసి అమ్మకాలు**
**టి-డెయిరీ సమాఖ్య చైర్మన్ అమిత్ రెడ్డి ఆరోపణలు**
**జగన్ ప్రభుత్వంలో ఫ్రాంచైజీ హక్కులు ప్రైవేటుకు**
**బ్రాండ్ పేరు దుర్వినియోగం చేసిన యాజమాన్యం**




**అమరావతి, మార్చి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ 'విజయ' బ్రాండ్‌పై (ఎఱయిఝుఝ ఝుఱతీఎ) కల్తీ ఆరోపణలు ముసురుకుంటున్నాయి. తెలంగాణలో అమ్ముతున్న ఈ బ్రాండ్ నెయ్యి కల్తీ అయినట్లు వెల్లడైంది. ఆధారాలను ఆ రాష్ట్ర డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తాజాగా బయటపెట్టారు. ఏపీ డెయిరీ ఉత్పత్తుల హక్కులను ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడమే కల్తీకి కారణమని తెలిపారు. ఏపీ పాల సేకరణతో సంబంధం లేకుండా గుజరాత్‌లో నెయ్యి తయారు చేస్తున్నారని ఆరోపించారు. ఈ నెయ్యిని జాతీయ ల్యాబ్‌కు పంపి పరీక్షలు చేయించడంతో వెజిటబుల్ ఆయిల్స్, రసాయనాలు ఉన్నట్లు తేలిందన్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ప్రైవేట్ సంస్థతో పాటు ఏపీ డెయిరీ ఫెడరేషన్‌పైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అమిత్ రెడ్డి హెచ్చరించారు. ఏపీ విజయ డెయిరీ పేరుతో విక్రయించే ఉత్పత్తులను అడ్డుకుంటామని పేర్కొన్నారు.

వైసీపీ ప్రభుత్వ నిర్వాకమే

ప్రజల్లో సమ్మకం, విశ్వసనీయత పొందిన విజయ బ్రాండ్ ఉమ్మడి రాష్ట్రానికి సంబంధించినది. రాష్ట్ర విభజన తర్వాత ఈ బ్రాండ్‌పై ఇరు రాష్ట్రాలకు హక్కులు సంక్రమించాయి. తెలంగాణలో సహకార రంగంలో పనిచేస్తున్న విజయ డెయిరీ.. అక్కడి రైతుల నుంచి పాలు సేకరించి, పాలు, పాల ఉత్పత్తులను ప్రజలకు అందిస్తోంది. ఏపీలో మాత్రం సహకార డెయిరీ వ్యవస్థ నిర్వీర్యమై, జిల్లా యూనియన్లుగా విడిపోయాయి. ఇక్కడ పాల సేకరణ వ్యవస్థ బలంగా లేకపోవడంతో పాలు, పాల ఉత్పత్తులను విజయ బ్రాండ్‌తో ప్రాసెసింగ్ మార్కెటింగ్ చేయడం లేదు. ఈ పరిస్థితుల్లో గత ప్రభుత్వం హైదరాబాద్‌కు చెందిన మేఘన ఫుడ్స్ అనే సంస్థకు విజయ బ్రాండ్‌పై ఫ్రాంచైజీ హక్కులు కల్పించడం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఏపీ డెయిరీ ఫెడరేషన్‌లో కీలక అధికారిని గత ప్రభుత్వ పెద్దలు ఒత్తిడి చేసి మరీ ఫ్రాంచైజీ హక్కులు ఇప్పించినట్లు సమాచారం. అప్పటి ఏపీ సీఎంవోలో ఉన్న అధికారి ఒకరు ఇందులో చక్రం తిప్పారని తెలుస్తోంది.ఆ ప్రైవేట్ సంస్థ యాజమాన్యం సహకార రంగంతోనూ తెలుగు రాష్ట్రాల రైతులతో సంబంధం లేకుండా అధిక లాభాల కోసం గుజరాత్‌లోని ఓ డెయిరీలో తయారు చేసిన కల్తీ నెయ్యిని తీసుకొచ్చి హైదరాబాద్ పరిసరాల్లో నెలకు 100 టన్నులు విక్రయిస్తోందని అమిత్‌రెడ్డి వెల్లడించారు. నెయ్యి ప్యాకెట్లపై ముందువైపు విజయ బ్రాండ్ అని, వెనుక మరో డెయిరీ పేరు ఉందని తెలిపారు. దానిపై ఉన్న హోలో గ్రామ్ అకౌంట్‌కు లాగిన్ అయితే వేరే కంపెనీ పేరు వస్తోందని, దీంతో నమూనాలను నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు( ఎన్డీడీబీ) ఆధ్వర్యంలోని ల్యాబ్‌కు పంపినట్లు వివరించారు. వెజిటబుల్ ఆయిల్స్, రసాయనాలు కలిసినట్లు నిర్ధారణ అయిందన్నారు.. కాగా, ఏపీ డెయిరీ ఫెడరేషన్ సదరు సంస్థకు మూడేళ్ల క్రితమే ఫ్రాంచైజీ హక్కులు కల్పించింది. దీనికి గాను లీటర్ పాలకు రూపాయి చొప్పున వసూలు చేస్తుందని సమాచారం. ఏపీ విజయ బ్రాండ్‌ను అమ్మకానికి పెట్టిన గత ప్రభుత్వ పెద్దలు రాష్ట్రం పరువు తీశారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా, విజయ బ్రాండ్‌తో పక్క రాష్ట్రంలో ప్రైవేట్ వ్యాపారులకు ఫ్రాంచైజీ హక్కులు ఇవ్వడంపై వివరణ ఇచ్చేందుకు ఏపీ డెయిరీ ఫెడరేషన్ అధికారులు అందుబాటులోకి రాలేదు.

## ఎన్టీఆర్ పురస్కారానికి చిరంజీవి ఎంపిక.. పల్లా శ్రీనివాసరావు అభినందనలు

**అమరావతి, మార్చి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** గద్దర్ అవార్డులపై తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన మహానాయకుడు నందమూరి తారక రామారావు పేరిట తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఎన్టీఆర్ జాతీయ పురస్కారానికి ప్రముఖ సినీ నటుడు చిరంజీవి ఎంపిక కావడం ఆనందదాయకమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా చిరంజీవికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తెలుగు సినిమా రంగానికి చిరంజీవి చేసిన సేవలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.







**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా... పెద్దారవీడు** జోరుగా సాగుతోంది. నెలనెలా పేదలకు పంపిణీ చేసేందుకు వస్తున్న బియ్యం యథేచ్ఛగా బ్లాక్‌మార్కెట్‌కు తరలిపోతున్నాయి. అధికార నాయకులకు బియ్యం అక్రమ వ్యాపారం కల్పవృక్షంగా మారింది. ప్రతినెలా లక్షలాది రూపాయలు అక్రమార్కుల జోబుల్లోకి వెళు తున్నాయి. పేదల బియ్యం మూడు దశలుగా చేతులు మారుతోంది. ప్రతినెలా పెద్దారవీడు మండలంలో సుమారు 100 టన్నుల బియ్యం అక్రమ రవాణా జరుగుతుంది. కార్డుదారుల నుంచి బియ్యాన్ని డీలర్లు కేజీ 12 కొంటున్నారు. డీలర్లు కార్డుదారుల ద్వారా వేలిముద్రలు వేయించుకొని రేషన్ బియ్యం తీసుకుంటున్నారు. డీలర్లు సేకరించిన బియ్యాన్ని కూటమి నాయకులు15కి కొనుగోలు చేస్తున్నారు. మధ్యవర్తులు కొనుగోలు చేసిన బియ్యంను మిల్లర్లకు 18 నుంచి 25 ధరకు విక్రయిస్తున్నారు. అధికార పార్టీ అండదండలతో రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం యథేచ్ఛగా జరుగుతుంది.అదేవిధంగా కొంతమంది త్రిపరాంతకం, ఎర్రగొండపాలెం మండలానికి చెందిన స్థానిక నాయకులు వినుకొండ కు రేషన్ బియ్యంను తరలిస్తున్నట్లు సమాచారం. ప్రతినెలా రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం నిరంతరంగా సాగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. నెలసరి మామూళ్లు తీసుకుంటూ అక్రమ వ్యాపారులకు సహకరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చెడ్డపేరు తప్ప తమకు ఎలాంటి ప్రయోజనం లేదని కొందరు డీలర్లు వాపోతున్నారు.అధికారులకు మామూళ్లు ఇవ్వగా తమకు మిగిలేది అతి తక్కువ అని కొందరు డీలర్లు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. ఎవరికి ఎంత వరకు ప్రయోజనం లభించినప్పటికీ రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం మాత్రం రింతరాయంగా సాగుతుండడంపట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడటంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.....

## సూపర్ సిక్స్ హామీలతో చంద్రబాబు నయవంచనకు పాల్పడ్డారని షర్మిల ఆరోపణ



**మార్చి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మహిళల భద్రత, సంక్షేమం విషయంలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆమె ఆరోపించారు. ఆకర్షణీయమైన పథకాలతో మహిళలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు.చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో మహిళలకు ఇచ్చిన మూడు హామీలను విస్మరించి నయవంచనకు పాల్పడిందని షర్మిల విమర్శించారు. 'మహాశక్తి' పథకం కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ.1500 ఇస్తామని చెప్పి 1.80 లక్షల మందిని, 'తల్లికి వందనం' కింద 20 లక్షల మంది తల్లులను మోసం చేశారని ఆరోపించారు. వడ్డీ లేని రుణాల హామీతో 1.18 లక్షల డ్వాక్రా మహిళలను వంచించారని అన్నారు. ఇంటికి మూడు సిలిండర్లు ఇస్తామని చెప్పి ఒకటి మాత్రమే ఇచ్చారని, ఇప్పుడు గ్యాస్ ధరలు పెంచి వంటింటిపై భారం మోపారని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వంపై కూడా షర్మిల విమర్శలు చేశారు. దేశంలో గంటకు 50 మంది మహిళలపై దాడులు జరుగుతుంటే 'నారీశక్తి వందన్' ఎక్కడుందని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం మహిళలను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే చూస్తోందని ఆమె వ్యాఖ్యానించారు.అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను విస్మరించి, వారిని అర్ధరాత్రి అరెస్టు చేయించి అవమానించారని దుయ్యబట్టారు. రెండేళ్ల పాలనలో కుటుంబాలపై రూ.15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపిన కూటమి ప్రభుత్వం, మహిళలను ఉద్ధరించామని చెప్పుకోవడానికి సిగ్గుపడాలని షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దివంగత వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు గ్యాస్ ధరల భారాన్ని ప్రభుత్వమే మోసేదని ఆమె గుర్తుచే

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం



**ఒంగోలు క్రైకౌంటర్ ప్రతినిధి,** నగరంలో త్రోవగుంట రోడ్డులోని బృందావనం గార్డెన్సులో జిల్లా యంత్రాంగం ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి జిల్లా కలెక్టర్ రాజ బాబు , ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, నగర మేయర్ గంగాడ సుజాత హుడా చైర్మన్ షేక్ రియాజ్ మాల కార్పోరేషన్ చైర్మన్ విజయ్ కుమార్ , ఒంగోలు మార్కెట్ యార్డు చైర్మన్ వెంకట్రావు , మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## ఏపీటిఎఫ్ కావలి డివిజన్ మహిళా దినోత్సవ వేడుకలు

### ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి




**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైం కౌంటర్ ప్రతినిధి,** పట్టణంలోని కలయిక కళ్యాణ మండపంలో ఏపీటీఎఫ్ కావలి డివిజన్ ఆధ్వర్యంలో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ మహిళా దినోత్సవానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని, మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, కుటుంబంలో అన్ని చూసుకుంటూ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని నిర్వహించడం సామాన్యమైన విషయం కాదన్నారు. ఇవన్నీ కూడా మహిళలు వంటి చేత్తో నిర్వహిస్తూ ప్రశంసలు పొందుతున్నారని తెలిపారు. కావలి, జలదంకి, కావలి టౌన్, బోగోలు, కలిగిరి, కొండాపురం మండలాలకు చెందిన ఏపీటీఎఫ్ మహిళా నాయకురాళ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ముందుగా మహిళలకు స్టార్ మహిళ ఆటల పోటీలు నిర్వహించారు. ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, జిల్లా అడహక్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, మహేష్, కిష్టయ్య, నరసింహారావు, నాయకులు బూచి మధుసూదన్ రావు, రమణ కుమార్, సంజీవ్, రాజేష్, ఏడుకొండలు, మహేంద్రనాథ్, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మెడలో చెప్పుల దండ

**ఉయ్యూరు, మార్చి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** స్కూల్‌కి యూనిఫాం, బూట్లు వేసుకురాలేదని.. విద్యార్థుల మెడలో చెప్పుల దండ వేసి శిక్ష విధించిన ఓ ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్వాకం ఇది. కృష్ణా జిల్లా ఉయ్యూరులోని శ్రీవిజయసాయి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న ఆరుగురు విద్యార్థులు.. శుక్రవారం బూట్లు, యూనిఫామ్ లేకుండా స్కూల్‌కు హాజరయ్యారు. దీంతో ఆగ్రహించిన ప్రిన్సిపాల్ వారు వేసుకుని వచ్చిన చెప్పులకు తాడు కట్టించి వారి మెడల్లోనే వేయించారు. ఈ విషయమై ఒక విద్యార్థి తండ్రి శనివారం జిల్లా విద్యాశాఖాధికారికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరపాలని డీవైఈఓ పద్మారాణి, ఎంఈఓ దుర్గాసాగర్‌ను డీఈవో ఆదేశించారు. శనివారం వారిద్దరూ పాఠశాలకు చేరుకుని విద్యార్థులు, తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యాన్ని విచారించారు. విచారణ నివేదికను జిల్లా విద్యాశాధికారికి అందజేస్తామని డీవైఈఓ పద్మారాణి చెప్పారు.



# ప్రధాని మోదీ పవన్ కల్యాణ్‌తో కలిసి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తామని చంద్రబాబుప్రకటన



**అమరావతి, మార్చి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. సభకు భారీగా తరలివచ్చిన మహిళలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తాను, ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ముగ్గురం కలిసి మహిళల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. సృష్టికి మూలం మహిళ అని, ప్రేమ, త్యాగం, కష్టానికి వారు ప్రతిరూపమని కొనియాడారు. తెలుగింటి ఆడబిడ్డలకు, దేశంలోని మహిళలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.సీఎంగానే కాకుండా ఒక అన్నగా, తండ్రిగా ఆడబిడ్డలను ప్రోత్సహించి ఉన్నత స్థానాలకు తీసుకురావడానికి తన సర్వశక్తులూ ఒడ్డుతానని చంద్రబాబు హామీ ఇచ్చారు. 2019–24 మధ్య కాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని, దానివల్ల తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తాను, మోదీ, పవన్ కల్యాణ్ కలిసి పేదలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, డ్వాక్రా, మెప్మా సంఘాలకు పూర్వ వైభవం తీసుకురావడమే తమ ఆలోచన అని పునరుద్ఘాటించారు. మహిళలకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన అన్నారు.మా ఆడబిడ్డలు తయారుచేసే వస్తువులకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో 'స్వయం' బ్రాండ్‌ను ప్రారంభించాం. ఈ బ్రాండ్‌కు నేనే బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను. నాణ్యత, ప్యాకేజింగ్, టెక్నాలజీ వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 84 లక్షల మందికి పైగా డ్వాక్రా సభ్యులున్నారు. వారందరినీ ఆర్థికంగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే మా సంకల్పం" అని వివరించారు.ఇప్పటికే లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలు ఉన్నారని, రాబోయే ఏడాదిలో మరో 5 లక్షల మందిని చేర్చి మొత్తం 6 లక్షల మందితో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. మహిళలు తయారు చేసే వస్తువులను వారే వినియోగించుకుంటే దాదాపు మూడున్నర కోట్ల మంది వినియోగదారులు ఏర్పడతారని, ఇది మార్కెటింగ్‌కు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఆయన పలువురు మహిళా ప్రముఖులను ప్రశంసించారు. దేశానికి రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్ము, ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ సమర్థవంతంగా పనిచేస్తున్నారని అన్నారు. వచ్చిన ఆదాయాన్ని సమర్థంగా వినియోగించి కుటుంబాన్ని నడిపే మహిళలే నిజమైన ఆర్థిక మంత్రులని చంద్రబాబు అభివర్ణించారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు కూడా ప్రధాన న్యాయమూర్తిగా ఒక మహిళ రాబోతున్నారని తెలపడం సంతోషంగా ఉందన్నారు.దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌ను గుర్తుచేసుకుంటూ, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి చట్టం చేసిన ఘనత ఆయనదేనని చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది, మహిళల కోసం ప్రత్యేకంగా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసింది కూడా ఎన్టీఆరే అని గుర్తుచేశారు. తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగాలు, కళాశాలల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించానని, ఆ నిర్ణయం వల్లే నేడు ఐటీ వంటి రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని వివరించారు. భవిష్యత్తులో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు రాబోతున్నాయని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని రాజకీయాల్లోకి రావడానికి మహిళలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.మహిళల భద్రత విషయంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏమాత్రం రాజీపడదని చంద్రబాబు తేల్చిచెప్పారు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే, అదే వారికి చివరి రోజు అవుతుంది. అలాంటి దుర్మార్గులను కఠినంగా హెచ్చరిస్తున్నా. మీ భద్రతకు చంద్రన్న ఉన్నంతవరకు భయపడాల్సిన అవసరం లేదు అని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర హోంమంత్రిగా కూడా ఒక మహిళే ఉన్నారని, ఎక్కడ సమస్య ఎదురైనా తక్షణమే స్పందిస్తారని గుర్తుచేశారు.ఇదే సమయంలో, రాష్ట్రంలో జనాభా తగ్గుదలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ఒకప్పుడు 'ఒక బిడ్డ ముద్దు, ఇద్దరు ఓకే, ముగ్గురు వద్దు' అన్నాను. కానీ ఇప్పుడు 'ఒక బిడ్డ వద్దు, ఇద్దరు ఓకే, ముగ్గురు ముద్దు' అని చెబుతున్నాను. రాష్ట్రంలో జననాల రేటు 1.5కి పడిపోయింది. ఇది ప్రమాదకరం. అందుకే పెద్ద కుటుంబాలను ప్రోత్సహించేందుకు అవసరమైతే మూడు పడకగదుల ఇల్లు, అదనపు రేషన్ వంటి ప్రోత్సాహకాలు అందిస్తాం" అని నూతన విధానాన్ని ప్రకటించారు.

# రైతమ్మలకు జేజేలు ఆదివాసీ వరికి రక్షణ

**అమరావతి, మార్చి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు మండలం సొవ్వ, కరకవలస గ్రామాల్లో 45 మంది మహిళా రైతులు... 13 పురాతన దేశీయ వరి రకాలను సాగు చేయడంతో పాటు, కరకవలస గ్రామంలో గెడ్డ వాగు వరదలకు మునిగిపోకుండా తట్టుకునే 4 నుంచి 6 అడుగుల వరకు పెరిగే దేశీయ వరిని సాగు చేస్తున్నారు. ఇక్కడి కుటుంబాలకు ఎకరం నుంచి రెండు ఎకరాలకు మించి ఉండదు. "ఇవి దేవుడు ఇచ్చిన ధాన్యపు రకాలు అని మా నమ్మకం. బస్నా సోప్పూర్, బుడమ ధాన్యం, దేశీ పెద్దధాన్యం, దేశీ రాజముడి, ఎర్ర ధాన్యం, గుడుం ధాన్యం, ఇసుకరవ్వలు, జోజోర్కి ధాన్యం, మాస్టర్ ధాన్యం, నల్ల ధాన్యం, పసుపు సన్నాలు, సోర్ ధాన్యం, తేటం ధాన్యం ఇలా 13 రకాలు పండిస్తున్నాం.ఇవన్నీ మా పూర్వీకులు ఎప్పుడో పండించినవే, మేము వాటిని కాపాడుకుంటున్నాం' అంటున్నారు లకోయి సుమతి. ఈ దేశీయ వరి రకాలను శుద్ధి చేసి (వేరే రకాలు కలవకుండా), వాటి ఉత్పత్తిని పెంచడానికి కరకవలస గ్రామంలో బయోడైవర్సిటీ బ్లాక్‌లను గ్రామస్తులంతా ఏర్పాటు చేసుకున్నారు. ఈ పురాతన వరి వంగడాల విలువను గుర్తించిన వాసన్, వికాస స్వచ్ఛంద సంస్థలు ఈ మహిళా రైతుల నుంచి ప్రతీ రకానికి 500 కిలోల చొప్పున్న సకరించి విత్తనాల అభివృద్ధికి, ఇతర ప్రాంతాలకు ఈ బియ్యాన్ని మార్కెటింగ్ చేసి ఆదివాసీల ఆదాయం పెంచడానికి కృషి చేస్తున్నాయి. స్థానిక వరి రకాలకు అధిక డిమాండ్ ఉంది. పర్యాటకులు అరకు లోయలోని దుకాణాల నుంచి కిలోకు రూ.80 చొప్పున చెల్లించి బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు.

కాయగూరలు, పండ్లకు కొత్త జీవం

తూర్పు కనుమల ప్రాంతం. పనస, పైనాపిల్, మామిడి వంటి పండ్లకు పెట్టింది పేరు. కానీ మార్కెట్ లేని రోజుల్లో అదే పంట రోడ్ల పక్కన పారేస్తున్న దృశ్యాలు రమణమ్మ మనసును కలిచివేశాయి. ఆమె ఒక వ్యవసాయ కూలీ. అనకాపల్లి జిల్లాలోని చోడవరానికి చెందిన ఆమె, బాల్యం నుంచే పేదరికంతో పోరాడుతూ వ్యవసాయ పనులు చేస్తూనే డిగ్రీ పూర్తి చేసింది. తమ ప్రాంతంలోని గిరిజన రైతులు నష్టపోతున్న తీరును చూసి ఊరుకోలేక, మాడుగుల సమీపంలోని 'వికాసవనం'లో చేరింది. అక్కడ కొన్ని సంస్థల సహకారంతో ఎకరం విస్తీర్ణంలో సోలార్ డ్రైయర్లు ఏర్పాటు చేసి కాయగూరలు, పండ్లకు కొత్త జీవం పోసింది. కొండ ప్రాంతాల్లో పండే పైనాపిల్, మామిడి, పనస, అరటి, సపోట వంటి సీజనల్ ఫ్రూట్స్‌ను ముక్కలుగా చేసి, డ్రై చేసి అన్‌సీజన్‌లోనూ అందుబాటులో ఉంచుతూ ఎగుమతులు మొదలుపెట్టింది. అల్లం, మునగాకు, కరివేపాకు, ఉసిరి పొడులు కూడా ఇక్కడే తయారవు తున్నాయి.




"అల్లం పొడి కూరల్లో, టీలో వేస్తారు. మ్యాంగో పొడి పులిహోర, కూరల్లో ఎక్కువగా అడుగుతున్నారు. ఉసిరి పొడికీ మంచి డిమాండ్ ఉంది. పనస, అరటి డ్రైడ్ ఫ్రూట్స్‌ను ఐస్‌క్రీమ్ కంపెనీలు కోరుతున్నాయి," అని రమణమ్మ చెబుతుంది. ఈ కృషిని గుర్తించిన హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ పండ్లు నిల్వ ఉండేందుకు కోల్డ్ స్టోరేజీ రూమ్ ఏర్పాటు చేసింది. ఫలితంగా రమణమ్మతో పాటు నలుగురు మహిళలకు ఉపాధి, రైతులకు నష్టాల తగ్గింపు, అన్‌సీజన్‌లోనూ పండ్ల లభ్యత. అధిక దిగుబడి వచ్చినప్పుడు పంటను విలువ ఆధారిత ఉత్పత్తిగా మార్చి లాభాలు పొందే మార్గం చూపింది. తూర్పు కనుమల్లో రమణమ్మ వెలిగించిన ఈ చిన్న దీపమే, పెద్ద మార్పునకు వెలుగుబాటగా మారింది.టమాటా.... ఒక సీజన్‌లో కిలోకి వంద రూపాయలుంటుంది... ఇంకో సీజన్ లో కిలోకి రూపాయి కూడా ధర పలకదు! ప్రతీ సీజన్ లోనూ పత్రికల్లో దీని ధర ఒక తప్పనిసరి వార్త! ఇలాంటి వార్తలను బ్రేక్ చేసిన రైతు భారతమ్మ. రాయలసీమ ప్రాంతంలో రైతులకు టమాటా సాగు ప్రతి ఏటా ఒక ప్రశ్నగానే ఉంటుంది. మార్కెట్ ధరలలో తీవ్రమైన తేడాలే దానికి కారణం. ఇలాంటి పరిస్థితిలో అనంతపురం జిల్లా, బండ్రేపల్లి గ్రామానికి చెందిన భారతమ్మ ఒక పరిష్కారం చూపారు. కేవలం టమాటా మాత్రమే కాకుండా, దాంతో పాటు మరికొన్ని అంతర పంటలను కలిపి సాగు చ్టేస 'పాలీ క్రాపింగ్' మోడల్స్‌ని ఆమె అమలు చేశారు.

"టమాటాతో పాటు కూరగాయలు, ఆకుకూరలను మిశ్రమ పద్ధతిలో అంతర పంటలుగా వేయడం, ఏడాది పొడవునా పెరిగే కొన్ని తీగ జాతి పంటలు కలిపి వేయడం, ఇలా రకరకాల ప్రయోగాలు చేశాను. మార్కెట్ ధరల వల్ల కలిగే రిస్కు తగ్గించడం, అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం అందేలా చూడటం... ఈ మోడల్స్ ఉద్దేశం. గత మూడేళ్లుగా ఈ విధానం పాటిస్తున్నాను. టమాటా వల్ల ఇప్పటి వరకు నష్టపోలేదు' అంటోంది భారతమ్మ. ఆమె సహజ వ్యవసాయ పద్ధతులు పాటిస్తున్నారు, ఆమెను ఆదర్శంగా తీసుకొని 8 మంది రైతులతో మొదలైన ఈ పాలీక్రాప్ విధానం ఇవ్వాళ 250 మంది రైతులకు చేరింది. శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలలో దాదాపు 96.50 ఎకరాల విస్తీర్ణంలో ప్రస్తుతం ప్రధాన పంట టమాటాను మరికొన్ని అంతర పంటలతో కలిపి సాగు చేస్తున్నారు.నాకు ముగ్గురు బిడ్డలు. డెలివరీకి ఏ ఆసుపత్రికీ వెళ్లలేదు. ఇంట్లోనే నార్మల్ డెలివరీ అయింది. ఇప్పటిదాకా మా కుటుంబానికి డాక్టర్ ఎలా ఉంటారో తెలీదు. ఒక్క టాబ్లెట్ కూడా వేసుకోలేదు. మేమే కాదు మా ఊరంతా అంతే ఆరోగ్యంగా ఉంటారు. ఇదంతా మా ప్రకృతి పంటల మహిమ" అన్నారు వినోద. ఆమెకు నాగ్వర్ గ్రామంలో (న్యాల్‌కల్ మండలం, సంగారెడ్డి జిల్లా) రెండు ఎకరాలుంది. దానిలో 25 రకాల చిరుధాన్యాలు పండిస్తున్నారు. "మాకు నీటి వసతి లేదు. వర్షాధార సాగు. మా అత్తమ్మల ద్వారా చిరుధాన్యాల పంటల సాగు నేర్చుకున్నాం. మంచు కురిసే సీజన్‌లో కొన్ని పంటలు ఆ తేమకే పండుతాయి. జొన్నల్లో 4 రకాలు, రాగులు, సజ్జలు, కొర్రల్లో అయిదేసి రకాలు... ఇలా ఏడాదంతా ఏదో ఒక పంట పండిస్తాం. నెలకో పంట దిగుబడి వస్తుంది. ముందు కుటుంబ అవసరాలకు ఉంచుకున్న తరువాత మిగిలిన పంటనే అమ్ముకుంటాం" అంటారామె. విత్తనాలు, ఎరువులు సొంతంగా తయారు చేసుకుంటారు తప్ప బయట నుంచి ఒక్కటి కూడా కొనరు. ఈ ఊరిలో ఎరువుల షాపులుండవు. అన్ని ఖర్చులు పోనూ ఎకరానికి లక్షన్నరకు పైగా లాభం వస్తుందన్నారు వినోద.వాతావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ పరిస్థితుల్లో చాలా తక్కువ నీటితో పండే చిరుధాన్యాల సాగును విస్తృతంగా చేపట్టడం మేలని వ్యవసాయ శాస్త్రవేత్తలంటారు. వీటికి కరువు ప్రాంతాలే అనుకూలం. అయితే మిల్లెట్స్ సాగులో రైతులు ముందుకు వచ్చినప్పటికీ, వాటి ప్రాసెసింగ్‌లో ఉన్న క్లిష్టత, వాటి వినియోగం తగ్గడానికి రైతులు నష్టపోవడానికి కారణం అయ్యింది. ఈ సమస్యకు కొత్త పరిష్కారం చూపారు కొందరు మహిళలు. చిరుధాన్యాల పోషక విలువలు కోల్పోకుండా వాటి పొట్టుతీయడానికి అవసరమైన యంత్రాలను ఏర్పాటు చేసి, మిల్లెట్స్‌ని పునర్వినియోగంలోకి తేవడానికి కృషి చేస్తున్నారు. ఇప్పుడు అన్ని రకాల మిల్లెట్స్‌ని ఆధునిక యంత్రాలపై ప్రాసెస్ చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లా మామిడిపాలెంలో ఏర్పాటయ్యింది 'మన్యం గ్రెయిన్స్'. ఊరి మధ్యనే 'మన్యం గ్రెయిన్స్' ఫ్యాక్టరీ పెట్టి, చిరుధాన్యాలతో సేమియా, ఇడ్లీ, దోసె పిండి తయారు చేసి ప్యాకింగ్ చేస్తున్నారు. అక్కడితో ఆగకుండా ఫ్యాక్టరీ సమీపంలో ఒక మిల్లెట్ రెస్టారెంట్ ఏర్పాటు చేసి, సజ్జల జంతికలు, జొన్నల స్నాక్స్, అరికల అప్పడాలు తయారు చేస్తున్నారు. 'మన్యం గ్రెయిన్స్' మహిళల కృషి వల్ల ఏజెన్సీ రైతుల కష్టానికి తగిన గిట్టుబాటు ధర లభించింది. మామిడిపాలెం చుట్టుపక్కల గ్రామాల రైతులు కూడా చిరుధాన్యాలు పండించుకొని ఇక్కడే ప్రాసెస్ చేయించుకొని లాభాలు పొందుతున్నారు. ఈ మిల్లెట్స్ మిల్, రెస్టారెంట్ వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా రెండొందలకు పైగా మహిళలకు ఉపాధి దొరికింది. వర్షాధార భూముల్లో అరుదైన సంపదను సృష్టించి, గ్రామీణ ఎకానమీని మార్చారు.

# మహిళలను ఎంట్రప్రెన్యూర్లుగా తయారు చేస్తున్నాం: సీఎం చంద్రబాబు



**అమరావతి, మార్చి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మహిళలందరికీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'అంతర్జాతీయ మహిళా దినోత్సవ' శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ట్విట్టర్(ఎక్స్) వేదికగా సీఎం ట్వీట్ పెట్టారు. మహిళలను ఎంట్రప్రెన్యూర్లుగా తయారు చేస్తున్నామని వ్యాఖ్యానించారు. మహిళల గౌరవం, భద్రత, స్వేచ్ఛ కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం.. 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగింటి ఆడపడుచులకు, తల్లులకు నా శుభాకాంక్షలు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు ఇవ్వడం నుంచి ప్రారంభమైన మహిళా సాధికారిత ప్రస్థానం ఈనాడు మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేసే విధంగా కొనసాగుతోంది. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, స్త్రీ శక్తి (ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం), దీపం–2 (ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం), ఎన్టీఆర్ భరోసా (వితంతు పింఛన్లు) వంటి పథకాలను అమలు చేస్తోంది. మెగా డీఎస్సీ ద్వారా 7955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు, 993 మహిళలకు కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చాం. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు చేస్తున్నాం. 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుని... ఇప్పటికి లక్ష మంది మహిళలను మైక్రో, ఎంఎస్ఎంఈ ఎంట్రప్రెన్యూర్లుగా తయారు చేశాం. మహిళల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ.... కేంద్ర ప్రభుత్వంతో కలిసి మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ నుంచి రక్షణకు ఉచిత వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టాం. మహిళల అభ్యున్నతి, భద్రత, గౌరవం, స్వేచ్ఛ కోసం అవసరమైన అన్ని కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. మహిళా సాధికారత విషయంలో మరిన్ని విజయాలు సాధించేందుకు మీ అందరి సహకారం, భాగస్వామ్యం కావాలి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మోదీజీ, రాష్ట్రపతికి మీరిచ్చే గౌరవం ఇదేనా.. ఫోటో షేర్ చేసిన మమత



**కోల్‌కతా: మార్చి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమబెంగాల్‌లో పర్యటన సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అమానించారంటూ తృణమూల్ కాంగ్రెస్‌పై ప్రధాన మంత్రి విమర్శించడంతో కేంద్రం, మమతా సర్కార్ మధ్య రాజకీయ వివాదం తీవ్రమైంది. తాజాగా మమతా బెనర్జీ 2024 నాటి ఒక ఫోటోను షేర్ చేశారు.

6లో

క్రైం కౌంటర్ ప్రకాశం

సోమవారం 09 మార్చి 2026

# ఆత్మహత్యకు యత్నించిన లండన్ గ్రాడ్యుయేట్‌ను కాపాడిన కంభం పోలీసులు

**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....** 'డయల్ 112' కాల్‌తో మెరుపు వేగంతో స్పందించి, రైల్వే ట్రాక్ వద్ద యువకుడి ప్రాణాలు కాపాడిన ఎస్సై. శివకృష్ణారెడ్డి ఉ బృందం
జిల్లా ఎస్పీ , ఆదేశాల మేరకు,మార్కాపురం పోలీసులు ప్రేమ వ్యవహారంతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు యత్నించిన ఓ యువకుడిని కంభం పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి కాపాడారు. వివరాల్లోకి వెళ్తే.. కృష్ణా జిల్లా అవనిగడ్డకు చెందిన లింగం గౌతమ్ (29) లండన్‌లో మాస్టర్స్ పూర్తి చేసి, గత మూడు నెలలుగా కంభంలో నివసిస్తున్నాడు. తనతో పాటు చదువుకున్న యువతి మరొకరితో వివాహం చేసుకోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన గౌతమ్, కంభం రైల్వే స్టేషన్ సమీపంలోని ట్రాక్ వద్దకు చేరుకుని ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో తన స్నేహితుడికి "మిస్ యూ" అని మెసేజ్ పంపాడు. విషయం గ్రహించిన స్నేహితులు తక్షణమే ఎమర్జెన్సీ నంబర్ 112 కు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే కంభం ఎస్సై. శివకృష్ణారెడ్డి మరియు సిబ్బంది యుద్ధప్రాతిపదికన స్పందించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యువకుడి సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా గాలించి, రైల్వే ట్రాక్ సమీపంలో అతడిని గుర్తించి ప్రాణాపాయం నుండి రక్షించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించి, అతనికి కౌన్సెలింగ్ నిర్వహించి, జీవితం విలువను వివరించారు. చివరకు యువకుడి సోదరికి క్షేమంగా అప్పగించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన పోలీసుల తీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యాపిస్తున్నాయి.....








## బాలికలకు ప్రోత్సాహక బహుమతులు అందజేత డి.ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం




**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా బాలికల ఉన్నత పాఠశాల , కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలయందు ఏర్పాటుచేసిన వ్యాసరచన, డ్రాయింగ్ ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు డీఎస్పీ సిహెచ్ వి బాలసుబ్రమణ్యం ఆదివారం ప్రశంసా పత్రాలు ,ప్రోత్సాహక బహుమతులనుఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఎటువంటి సందర్భాలలో కూడా ధైర్యంగా ఉండాలని సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్చుకుని ప్రతి ఒక్క సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ షేక్ అన్వర్ భాషా, టౌన్ ఎస్సై పులి శివ నాగరాజు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి.. ఐదుగురు అరెస్ట్



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా...** కంభంలోని ఒక రెసిడెన్సీ లాడ్జిలో పేకాట ఆడుతున్నా ఐదుగురిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 6,060 రూ// ల నగదు స్వాధీనం చేసుకున్నారు. కంభం మండలం ఎస్సై శివకృష్ణారెడ్డి మాట్లాడుతూ నివాస సముదాయాల్లో , అపార్ట్మెంట్స్ లో, నిబంధనలకు విరుద్ధంగా పేకాట వంటి అసాంఘిక పనులకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.....

## ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది.. జొన్నలగడ్డ గోవిందయ్య (రిటైర్డ్ హెడ్మాస్టర్)

*గురువును సత్కరించడం ఆనందదాయకం.. పందిటి వెంకట తిరుపతి*





**సి ఎస్ పురం/పామూరు, మార్చి 8, క్రైం కౌంటర్** వృత్తుల లోకల్లా ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని రిటైర్డ్ హెడ్మాస్టర్ జొన్నలగడ్డ గోవిందయ్య అన్నారు. శనివారం చంద్రశేఖరపురం మండలం కొండ బోయినపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ అయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయురాలు తాతపూడి మిరియమ్మ ( 95) వైఫ్ ఆఫ్ దేవదానం ను రిటైర్డ్ సైంటిస్ట్ పందిటి వెంకట తిరుపతి తన ఉపాధ్యాయులైన తాతపూడి మరియమ్మను శాలువాతో, గులాబీ దండతో ఘనంగా సత్కరించి గురు శిష్యుల బంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమములో రిటైర్డ్ హెడ్మాస్టర్ జొన్నలగడ్డ గోవిందయ్య, పందిటి వెంగళరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఉపాధ్యాయురాలు మరియమ్మ తిరుపతి కి అక్షరాభ్యాసము చేసిన మొదటి ఉపాధ్యాయురాలు .ఎన్ని సంవత్సరములు తర్వాత గురువుని గుర్తు పెట్టుకొని సత్కరించటం చాలా అరుదైన విషయం అని, ఈ ప్రపంచంలో ఎవరికీ లేని గౌరవం ఉపాధ్యాయ వృత్తికి ఉందనటానికి ఇది ఒక నిదర్శనం అని అన్నారు. వెంకట తిరుపతి స్వగ్రామమును మరిచిపోకుండా ముసలివారైనా చాలామందిని పలకరించి వారి ఆరోగ్య విషయంలను తెలుసుకొని వారికి పండ్లను పంపిణీ చేశారు.బెంగుళూరులో స్థిరపడిన ఆయన పెద్దలపట్ల ఉన్న గౌరవానికి ఇది ఒక మంచి ఉదాహరణ సమాజములోని నేటి యువత ఈయనలో ఉన్న మంచి గుణాలను ఆదర్శంగా తీసుకోవాలని వారు కోరారు.

## ఉన్న బిడ్డలకే దిక్కులేదు.. ముగ్గుర్ని కనాలా?

**పాపులేషన్ పాలసీపై షర్మిల ఎద్దేవా**
**ఉపాధి పథకంపై మోదీని ప్రశ్నించని జగన్, బాబు, పవన్**
**భీమడోలు, ఎర్రంపల్లిలో ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర**



**భీమడోలు/చింతలపూడి, మార్చి** 'ఉన్న బిడ్డలకే ఉద్యోగాలు లేవు. మీరిచ్చే రూ.25 వేల కోసం మూడో బిడ్డను కనాలా?' అంటూ సీఎం చంద్రబాబు పాపులేషన్ పాలసీని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. ఏలూరు జిల్లా భీమడోలు, చింతలపూడి మండలం ఎర్రంపల్లిలో శనివారం ఆమె ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర నిర్వహించారు. రచ్చబండ సభల్లో ఉపాధి హామీ కూలీలు, రైతులతో మాట్లాడారు. 'జగన్, చంద్రబాబు కలిసి రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో రూ.15 వేల కోట్లు విద్యుత్ చార్జీల భారం మోపింది. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఉపాధి హామీ పథకాన్ని ఎత్తేయాలని చూస్తున్నారు. వీబీజీ రామ్‌జీ పథకం కాంట్రాక్టర్ల జేబులు నింపేదిగా ఉంది. మోదీ ప్రభుత్వం తెస్తున్న కొత్త ఉపాధి చట్టంతో రాష్ట్రంపై రూ.ఐదు వేల కోట్ల భారం పడుతుంది. ఈ నిర్ణయాన్ని బాబు, జగన్, పవన్ వ్యతిరేకించడం లేదు. వీరికి రాష్ట్రాభివృద్ధిపై చిత్తశుద్ధి లేదు. మాజీ సీఎం జగన్ మోదీకి వంగి వంగి దణ్ణాలు పెడుతున్నారు. మోదీ చేస్తున్న అన్యాయాలను ప్రశ్నించడం లేదు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలి' అని షర్మిల అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేడీ శీలం, పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజనాల రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం..

**పేట తిరుపతిరెడ్డి (యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి)**






**పామూరు, మార్చి 8, క్రైం కౌంటర్** సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పేట తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యూటీఎఫ్ ఆధ్వర్యంలో పామూరు సి ఎస్ పురం మండల శాఖల సహకారంతో పామూరు యుటిఎఫ్ భవన్ లో జరిగినది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి షేక్ రజియా, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు షేక్ షమీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నట్లు , ముఖ్యంగా మహిళలు విద్య, వైద్య రాజకీయ రంగాలలో ముందున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు బి వి లక్ష్మి, జి పార్వతి, షేక్ మేరీషా ,ధనలక్ష్మి, పద్మావతి, జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ జై వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొటోకాల్ ఉల్లంఘన ఉత్తమాట... బీజేపీపై మమత ఫైర్

**కోల్‌కతా, మార్చి 8, క్రైం కౌంటర్** పశ్చిమబెంగాల్‌లోని సిలిగురిలో అంతర్జాతీయ సంతాల్ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యేందుకు జరిపిన పర్యటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తిప్పికొట్టారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఎలాంటి ప్రొటోకాల్ ఉల్లంఘన జరగలేదని స్పష్టంచేశారు. ఈనెల 7న రాష్ట్రపతి పర్యటన సందర్భంగా చిన్న వేదిక ఏర్పాటు చేయడం, తక్కువ మంది హాజరు కావడం, మమతాబెనర్జీతో సహా రాష్ట్ర ముఖ్యమంత్రులు గైర్హాజరు కావడంపై రాష్ట్రపతి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ చర్యను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు బీజేపీ నేతలు ఖండించారు. రాజకీయ ప్రయోజనాల కోసమే..

7లో



## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలుఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,పట్టణంలోని జడ్పీ బాలుర హైస్కూల్ లో ఐసిడిఎస్, డిఆర్డిఏ, మెప్మా శాఖల ఆధ్వర్యంలో ఆ జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూమహిళలు సదా గౌరవనీయులు. పురుషులతో సమానంగా ప్రతిభ కనబరుస్తూ అన్నిరంగాలలో దూసుకు వెళుతున్నారనీ అన్నారు మహిళలు స్వయం శక్తివంతులుగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తోందనీ చెప్పారు.మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడటంతో పాటు, ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలనీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకువచ్చిన డ్వాక్రా గ్రూపుల వ్యవస్థ రాష్ట్ర మహిళల దిశను మార్చేసిందనీ తెలియజేశారు. మహిళల వంటకష్టాలు చూడలేక దీపం పథకాన్ని ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి ఆయన సూచించారు.

చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనం, స్త్రీ శక్తి పేరుతో ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు. ఇవన్నీ ఈ ప్రభుత్వంలో మహిళలకోసం అందిస్తున్న పథకాలనీ వివరించారు.

ఆడబిడ్డల చదువుల కోసం ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, పేదింటి ఆడ పిల్లల పెళ్లిళ్ల కోసం ఎన్టీఆర్ కల్యాణలక్ష్మి పథకాలు కొత్తగా అమల్లోకి వచ్చాయనీ ఆడబిడ్డల సంక్షేమం కోసం చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనీ తెలియజేశారు. కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించింది ఎక్కువగా మహిళలే,డ్వాక్రా సంఘాలు మరింత బలోపేతం కావాలనీ అభిప్రాయపడ్డారు.

కందుకూరు నియోజకవర్గంలో త్వరలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు కాబోతోందనీ చెప్పారు.యువతులు, మహిళలకు ప్రాధాన్యత ఉంటుందనీ త్వరలో వివోఏలకు సెల్ ఫోన్లు, ఏపీఎంలకు ల్యాప్ టాప్ లు ఇవ్వబోతున్నారనీ అన్నారు. 18 సంవత్సరాల లోపు యువతులకు వివాహాలు చేయవద్దు. వారిని చక్కగా చదువుకోనివ్వండనీ అన్నారు. కందుకూరు నియోజకవర్గం పారిశ్రామిక కేంద్రంగా మారబోతోందనీ త్వరలో వేల సంఖ్యలో ఉద్యోగాలు రాబోతున్నాయనీ తెలిపారు.

సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ దేశంలోని ఐఏఎస్ లలో 40 శాతం మంది మహిళలు ఉన్నారని తెలిపారు. మన రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాలు పనితీరుకు దేశంలోనే గుర్తింపు ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అందిపుచ్చుకొని, మహిళలు మరింత బలమైన శక్తిగా ఎదగాలని సబ్ కలెక్టర్ ఆకాంక్షించారు.అంతకుముందు సబ్ కలెక్టర్ హిమవంశీ, మున్సిపల్ కమిషనర్ అనూష, ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ ఇంద్రాణి తదితరులతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలనుతెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం వ్యాప్తంగా 1683 స్వయం సహాయక సంఘాలకు, 238 కోట్ల రుణాలను ఆయనచేతుల మీదుగా అందించారు. వివిధ రంగాలలో ఉత్తమ సేవలందించిన మహిళా మణులను ఘనంగా సత్కరించడంతోపాటు, మెమెంటోలను అందజేశారు.

వేడుకలకు హాజరైన మహిళలందరికీ ఆయన ఉచితంగా భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, మెప్మా సీఎంఎం ఫణికుమారి, మెడికల్ ఆఫీసర్ బ్యూలా గ్రేస్, సమైక్య అధ్యక్షురాలు, ఏపిఎంలు, వివోఏలు, ఆర్పీలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రత కోసం శ్రమించే మహిళలకు ఘన సత్కారం

### మానవతా సేవా సంస్థ చైర్మన్ గుంటక వనజాక్షి



క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్కాపురం పట్టణంలో హృదయాన్ని హత్తుకునే సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఆదివారం మార్కాపురం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆసుపత్రి పరిశుభ్రత కోసం నిత్యం శ్రమిస్తున్న మహిళా శానిటరీ సిబ్బందికి చీరలు పంపిణీ చేసి ఘనంగా సత్కరించారు. సమాజ ఆరోగ్యానికి కీలకమైన పరిశుభ్రత బాధ్యతలను నిర్వర్తిస్తున్న ఈ మహిళల సేవలను గుర్తించి వారికి గౌరవం తెలియజేయడం కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది.ఈ సందర్భంగా మానవతా సేవా సంస్థ చైర్మన్ గుంటక వనజాక్షి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆసుపత్రుల్లో పరిశుభ్రత కోసం అహర్నిశలు కష్టపడుతున్న శానిటరీ సిబ్బంది సేవలు అమూల్యమని తెలిపారు. వారి సేవలకు గుర్తింపుగా మహిళా దినోత్సవం సందర్భంగా చీరలు అందజేసి సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి, ట్రెజరర్ టి. శ్రీనివాసరావు, ఆర్.కే.జి నర్సింహం, మహిళా సభ్యులు కే. మల్లేశ్వరి, వి. భూలక్ష్మి, ఎన్. సుజాత, పి. స్వప్న తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆసుపత్రి సిబ్బంది, స్థానికులు కూడా హాజరై మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. చీరలు అందుకున్న మహిళా శానిటరీ సిబ్బంది మానవతా సేవా సంస్థకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.....

## శ్రీ గాయత్రి విద్యాసంస్థలలో అంతర్జాతీయ మహిళా

క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణం లోని శ్రీ గాయత్రి ఒలింపియాడ్ శ్రీ గాయత్రి ఇ-టెక్నో పాఠశాలల ఆధ్వర్యంలో 'అంతర్జాతీయ మహిళా దినోత్సవ 2026' వేడుకలు అత్యంత వైభవంగా ఆదివారం జరిగాయి.ఉత్సాహభరితమైన క్రీడలు వేడుకలు:

ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థుల తల్లులకు మరియు పాఠశాల సిబ్బందికి ప్రత్యేక క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు పెద్ద సంఖ్యలో హాజరైన తల్లులు, ఉపాధ్యాయులతో కలిసి వివిధ రకాల క్రీడలలోపాల్గొని తమలోని క్రీడా స్ఫూర్తిని చాటారు.తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్య అనుబంధాన్ని పెంచేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని కళాశాల చైర్మన్ సీహెచ్ రామకృష్ణా రావు తెలియజేసారు .

మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వినోదభరితమైన క్రీడా పోటీలు అందరినీ అలరించాయి. విజేతలకు బహుమతులు అందజేయడంతో పాటు, పాల్గొన్న వారందరూ ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా ఈ




వేడుకలలోపాలుపంచుకున్నారు.మహిళల శక్తిని, సమాజంలో వారి ప్రాముఖ్యతను గౌరవిస్తూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం తమకు ఎంతో సంతోషాన్నిస్తోందని శ్రీ గాయత్రి విద్యాసంస్థల ప్రతినిధులు పేర్కొన్నారు.

## మహిళా దినోత్సవవేడుకలు



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భం గా జన విజ్ఞాన వేదిక అధ్యర్యంలో స్థానిక బాలికల వసతి గృహము లో కార్యక్రమం ఆదివారంజరిగింది.ఈ కార్యక్రమానికి జి. సమత అధ్యక్షత వహించగా బాలికల ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు ద్వారకారాణి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. వారు తమ సందేశం లో అంతర్జాతీయం గా సాగిన పోరాట ఫలితం గా ఈ వేడుకలను నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు.స్త్రీ లు అన్ని రంగాలలో రాణిస్తున్నారని ఇది అభినందనీయం అన్నారు..దేశం అభివృద్ధి సాధించడం లో మహిళలు చూపిన తెగువ గుర్తుంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో హాస్టల్ వార్డెన్ రమాదేవి, కాలేజీ హాస్టల్ వార్డెన్ విజయ లక్ష్మి, జన విజ్ఞాన వేదిక నాయకులు లక్ష్మి ప్రసన్న, కావేరి, పద్మావతి, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు జి వి మాల్యాద్రి, కార్యదర్శి టీ వి వి కృష్ణకుమార్, మండల భాద్యులు వి. శరత్ బాబు, జె. నరసింగరావు, సిహెచ్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్టల్ సిబ్బందిని సన్మానించారు.

## సబ్సిడీ పై లభించే బోట్లను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలి ! ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పిలుపు



కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి మత్స్యకార యోజన కింద రూ.1 కోటి 20 లక్షల విలువ గల నూతన ఫిషింగ్ బోటును బోగోలు మండలంలోని జువ్వల దిన్నేమత్స్యకార మహిళ పోలమ్మకు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా బోటును నడిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవం రోజున పోలమ్మ తీసుకున్న ఈ ధైర్యవంతమైన నిర్ణయం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. మత్స్యకార యోజన ద్వారా ప్రభుత్వం నుంచి రూ.48 లక్షల సబ్సిడీ లభించగా, మిగిలిన రూ.72 లక్షలను స్వంతంగా పెట్టుబడి పెట్టి, బ్యాంకు రుణం తీసుకొని పోలమ్మ ఈ బోటును కొనుగోలు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ బోటు ద్వారా సుమారు 15 నుండి 20 కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని ఆయన అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తగా పోలమ్మ చూపిన ధైర్యం ఇతర మత్స్యకారులకు స్ఫూర్తినివ్వాలని కోరారు. కావలి నియోజకవర్గంలో ఉన్న మత్స్యకారులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని బోట్లు కొనుగోలు చేసి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తోందని ఆయన చెప్పారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుతో స్థానిక యువత దూర ప్రాంతాలైన మంగళూరు, కోయంబత్తూరు, పాండిచేరి వంటి ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే ఉపాధి పొందే అవకాశం ఏర్పడిందన్నారు. కావలి ప్రాంతంలో సముద్ర జలాలు పరిశుభ్రంగా ఉండటం వల్ల చేపల ఉత్పత్తి ఎక్కువగా ఉందని, అందుకే చెన్నై, పాండిచేరి వంటి ప్రాంతాల నుంచి మత్స్యకారులు ఇక్కడికి వచ్చి చేపలు పట్టుతున్నారని ఆయన తెలిపారు. మత్స్య సంపదను కాపాడుకుంటూ చిన్న చేపలను తిరిగి సముద్రంలో వదిలి పెద్ద చేపలను మాత్రమే పట్టుకోవడం ద్వారా సముద్ర సంపదను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రస్తుతం జువ్వలదిన్నె ప్రాంతంలో నాలుగు బోట్లు మాత్రమే కొనుగోలు చేశారని, ఇంకా ఎక్కువ మంది ముందుకు వస్తే ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడానికి సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఈ హార్బర్ మత్స్యకారుల అభివృద్ధికి నాంది పలికే కేంద్రంగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పోలమ్మ తీసుకున్న ధైర్యవంతమైన నిర్ణయానికి ఆయన ప్రత్యేకంగా అభినందనలను తెలిపారు. ఆమెకు వెన్నుదన్నుగా నిలిచిన కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా ఆమె భర్తకు ఆయన ధన్యవాదాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జెడి శాంతి, స్థానిక నాయకులు, మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన సమాజం మన దేశ గుర్తింపులో అంతర్భాగం: పవన్ కల్యాణ్



అమరావతి, మార్చి 8 పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో సంతల్ సమావేశంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ట్విట్టర్(ఎక్స్) వేదికగా డిప్యూటీ సీఎం ట్వీట్ పెట్టారు. సంతల్ సమాజం సంస్కృతి భాగస్వామ్యం, గౌరవాన్ని కొనసాగించాలని సూచించారు. సంతల్ సమాజ సభ్యుల సమావేశానికి అంతరాయం ఏర్పడటం విచారకరమని పేర్కొన్నారు. సంతల్ సమావేశాలు సమగ్రత, సున్నితత్వం, ప్రణాళికను ప్రతిబింబించాలని చెప్పుకొచ్చారు. రాష్ట్రపతి పర్యటన గౌరవంగా నిర్వహించాల్సిన బాధ్యత స్థానిక ప్రభుత్వానిదని సూచించారు. గిరిజన సమాజాలు మన దేశ గుర్తింపులో అంతర్భాగమని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు.

ఇందులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిలుచుని ఉండగా, మోదీ కూర్చుని ఉండటం కనిపిస్తోంది. 'రాష్ట్రపతిని గౌరవించడమంటేనా ఇదేనా' అని మమత ఈ సందర్భంగా నిలదీశారు.మమతా బెనర్జీ షేర్ చేసిన ఫోటో 2024 మార్చి నాటిది. బీజేపీ అగ్రనేత ఎల్కే అద్వాణీకి దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న'ను రాష్ట్రపతి అందజేసినప్పటి ఫోటో ఇది. ఆ సమయంలో అద్వాణీ పక్కనే మోదీ కూర్చుని ఉన్నారు. తాజాగా పశ్చిమబెంగాల్‌లో రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఆమెను మమత ప్రభుత్వం అవమానించిందంటూ ఓ ట్వీట్‌లో మోదీ తప్పుపట్టారు. దీనిపై మమతా బెనర్జీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో కౌంటర్ ఇచ్చారు. ఇది మీ కోసమే, ముఖ్యంగా ప్రధానమంత్రి కోసం. మీరు గిరిజన నేత, భారత రాష్ట్రపతిని గౌరవించలేదు. రాష్ట్రపతి నిలబడి ఉంటే ప్రధాని కూర్చుని ఉన్నారు' అని బెనర్జీ అన్నారు. తమకు రాష్ట్రపతి అంటే గౌరవం ఉందని, వారికి మాత్రం ఆ గౌరవం లేదని చెప్పడానికే ఈ ఫోటోను షేర్ చేస్తున్నానని చెప్పారు.

క్రైమ్ కౌంటర్ కృష్ణా

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,పట్టణంలోని లెనిన్ నగర్ లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సుదర్శి రావమ్మ అధ్యక్షతన ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం జరిగాయి. ముందుగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జెండాను పాకల జయమ్మ ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు విజయ మాట్లాడుతూ మహిళలు అణగదొక్కబడుతున్న దేశంలో మనం ఉన్నామని, వాటిని ఎదుర్కోవాలంటే మనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉండాలని ఆమె అన్నారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన చట్టాలను ప్రతి ఒక్కరు తెలుసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వాలు మహిళల కోసం ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చామని పదేపదే చెబుతున్నారని అయితే మహిళలపై ఇంకా దాడులు ఎందుకు జరుగుతున్నాయని ఆమె ప్రశ్నించారు. చట్టాలను నామకే వాస్తు తీసుకొచ్చి వాటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరచకుండా మహిళలపై దాడులు చేస్తున్న బడా బాబులను రక్షించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. పురుషులతో సమానంగా మహిళలు ప్రతి రంగంలో ముందుంటున్నారని అయితే వారికి సమానంగా వేతనాలు ఇవ్వకుండా మహిళల పట్ల వివక్షత చూపుతున్నారని ఆమె అన్నారు. మనకి రావాల్సిన హక్కులను మనం కాపాడుకునేందుకు మహిళలందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. మరో ముఖ్య అతిథి రైతు సంఘం నాయకులు కే వీరారెడ్డి మాట్లాడుతూ ప్రతి పనిలో మహిళ ముందుంటుందని పంటలు పండించే రైతులలో ఎక్కువ శాతం మహిళలే ఉంటున్నారని వారు తలుచుకుంటే దేశ ఆర్థిక స్థితిగతులను సైతం మార్చగలిగిన శక్తి మహిళలకు ఉందని ఆయన అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అంతర్జాతీయ రైతు మహిళా దినోత్సవం గా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మహిళలకు ఉపాధి కలిగించడంలో కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేసిందని అయితే దేశ ప్రధాని నరేంద్ర మోడీ దానిని విచ్ఛిన్నం చేస్తూ రాంజీ ఉపాధి హామీ పేరు మార్చి పేదలకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆయన అన్నారు. రాత్రి వేళల్లో కూడా మహిళల చేత పనులు చేపించే విధంగా పథకాలను తీసుకొస్తున్నారని వాటిని తిప్పి కొట్టాల్సిన అవసరం మన అందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సుదర్శి స్రవంతి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు రావులకొల్లు లక్ష్మి, సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి బి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కే మురళి, వై ఆనందమోహన్, సిపిఐ నాయకులు ఉప్పుటూరు మాధవరావు, కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు వలేటి కల్పన, మెండా శైలజ, బెల్లంకొండ జ్యోతి, లింగా బత్తిన మాధురి, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను గౌరవించడం లో ప్రత్యేకంగా నిలిచిన 'నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్'..





ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,మార్చ్ 08(క్రైం కౌంటర్ డెస్క్): నగరంలోని ఆర్టీసీ డిపో నందు "అంతర్జాతీయ మహిళా దినోత్సవ"కార్యక్రమన్ని డిపో యూనియన్ ఆఫీస్ వద్ద మహిళామణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు సీసీఎస్ ఎంసీ మెంబెర్ కేవీఎస్ రాజు పాల్గున్నారు. అనంతరం యూనియన్ కార్యాలయం లో మహిళా ఉద్యోగులతో కేక్ కట్ చేపించి,కేవీఎస్ రాజు మరియు సెక్రటరీ తోపాటు కమిటీ సభ్యుల చేతుల మీదుగా మహిళా దినోత్సవ మేమేంటోను బహుకరించారు. అనంతరం కేవీఎస్ రాజు మాట్లాడుతూ మహిళా కండక్టర్లుగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళా స్త్రీ శక్తి పథకం లో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మొక్కవోని దీక్షతో తమ ఉద్యోగాలను సక్రమంగా నిర్వహిస్తున్నందుకు మరియు మహిళలుగా కుటుంబ బాధ్యలను ఒక చేత్తో ఉద్యోగ బాధ్యతలను మరో చేత్తో నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు రాష్ట్ర కమిటీ తరుపున హృదయ పూర్వక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరీ పసుపులేటి శ్రీనివాసరావు,కోశాధికారి వి. ఆంజనేయులు,వైస్ ప్రెసిడెంట్ బిఎన్ రావు,డ్రైవర్ అసోసియేషన్ సెక్రటరీ జె ఎస్ రావు,అంకమరావు శేషగిరి, గ్యారేజ్ అధ్యక్షులు శంకర్,మరియు గ్యారేజ్ సిబ్బంది అధికంగా పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరి కుటుంబాన్ని ఆదుకోవాలి!

## ఏపీ గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం డిమాండ్



వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి, మండలంలోని పోలినేనిపాలెం గ్రామానికి చెందిన గొర్రెల కాపర్లు, పి పాపారావు( వయస్సు50) శ్రీకాంత్( వయస్సు 18 )తండ్రి,కొడుకులు మధ్యాహ్నం అన్నం తినే సమయంలో మంచినీళ్ల కోసం నీటి కుంట వద్దకు వెళ్లి జారిపడి మృతి చెందిన విషయము పాఠకులకు విదితమే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గ్రామాన్ని సందర్శించి బాధితులను ఆదివారం పరామర్శించారు. కుటుంబ వివరాలను ఆర్థిక పరిస్థితులు అడిగి తెలుసు కన్నారు. ఈ సందర్భంగా ఏ.పీ గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి తిరుపతిరావు మాట్లాడుతూ చాలా దారుణమైన విషాదకరమైన సంఘటన , ఆయన భార్య లక్ష్మీకాంతమ్మ తో మాట్లాడగా భర్త, ఎదిగిన కొడుకు ఇద్దరూ మృతి చెందడశీ తో నాకు దిక్కెవరని కన్నీరు,మున్నీరు వి లిపించారు. ఒంటరిగా మిగిలాను ఎలా బతకాలని తీవ్రమైన మానసిక ఆందోళనలతోఆమె ఉన్నది గతంలో ఈ కుటుంబం కౌలు వ్యవసాయం చేసేవారు నష్టాలువచ్చిఅప్పులపాలు అయ్యాయి. అవి తీరుద్దామని మరికొంత అప్పు చేసి గొర్రెల కొనుక్కొని జీవనం సాగిస్తున్న పరిస్థితి ఉన్నది. ఇంతలో ఈ ఘోరమైన సంఘటన జరగడంతో ఆర్థికంగానూ మానసికంగానూ ఉన్న ఆధారం పోవడం అప్పులు ఎలా తీర్చాలో ఎలా బతకాలో అర్థం కాని పరిస్థితిలో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కనుక రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి రూ 50 లక్షల నష్టపరిహారం అందించాలని, ప్రైవేటు అప్పులు తీర్చే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని, ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, అన్ని రకాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శిఎం. రమేష్ సిఐటియు జిల్లా నాయకులు జి వి బి కుమార్,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాదాల రమణయ్య, సిఐటియు మండల కన్వీనర్, కో కన్వీనర్ సాధు చెన్నకేశవులు ఎస్.డి.గౌస్ బాషా, ఏ.పీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దార్ల మాధవరావు, స్థానిక నాయకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# విదేశాల్లో వైద్య విద్య చదివినవారికి.. శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాల జారీ

అమరావతి, మార్చి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్): విదేశాల్లో వైద్య విద్య అభ్యసించిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపికబురు వినిపించింది. విదేశాల్లో ఎంబీబీఎస్ పూర్తి చేసి మనదేశానికి తిరిగి వచ్చిన విద్యార్థులు.. రిజిస్ట్రేషన్ పత్రాలకు సంబంధించి సమస్య ఎదుర్కొంటున్నారు. శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాలు జారీ చేయకపోవటంతో ఇబ్బందులు పడుతూ వచ్చారు. అయితే వారి సమస్యను ఏపీ ప్రభుత్వం తాజాగా పరిష్కరించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ కారణంగా విదేశాల్లో వైద్య విద్య అభ్యసించిన విద్యార్థులకు శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాలు జారీ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 70 మంది విద్యార్థులకు శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాలు అందించనున్నారు. ఇందుకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సిద్ధమైంది. ఇప్పటికే నలుగురు విద్యార్థులకు శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాలు అందించారు.

ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా ఇప్పటికే నలుగురికి శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాలు అందించారు. మిగిలిన 66 మంది విద్యార్థులకు సోమవారం ( మార్చి 9 ) నుంచి శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాలు అందించనున్నారు. ఈ విషయాన్ని ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీహరిరావు వెల్లడించారు. మరోవైపు శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాల జారీ విషయంలో ఏపీ మెడికల్ కౌన్సిల్ ఓ నిబంధన విధించింది. ఉక్రెయిన్, చైనా, ఫిలిప్పీన్స్, కజకిస్తాన్ వంటి ఏడు దేశాల్లో ఎంబీబీఎస్ చదివి.. ఏపీలో ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన వారికి మాత్రమే శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాలు జారీ చేయనున్నారు. ఈ విషయాన్ని ఏపీ మెడికల్ కౌన్సిల్ స్పష్టం చేసింది. మరోవైపు విదేశాల్లో ఎంబీబీఎస్ చదువుతున్న భారతీయ విద్యార్థులకు జాతీయ వైద్య కమిషన్ కీలక సూచన చేసింది. కరోనా, ఇతర కారణాలతో ఆన్‌లైన్ క్లాసులకు హాజరైన వారు.. ఆన్‌లైన్ తరగతులకు బదులుగా కాంపెన్సేషన్ తరగతులు పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు జాతీయ వైద్య కమిషన్ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మెడికల్ కౌన్సిళ్లకు ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది.

# జన్మదిన శుభాకాంక్షలు - కావ్యశ్రీ





సి ఎస్ పురం/మార్చి 8, క్రైం కౌంటర్ నేడు జన్మదినాన్ని జరుపుకుంటున్న కావ్యశ్రీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

ఆమె జీవితం ఆనందం, ఆరోగ్యం, విజయాలతో నిండాలని దేవుడిని మనసారా కోరుకుంటూ... హ్యాపీ బర్త్‌డే కావ్యశ్రీ.మీ జీవితంలో ప్రతి రోజు సంతోషం, శ్రేయస్సు నిండాలి. ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల దీవెనలతో శుభాకాంక్షలు తెలిపిన వారి జేజి జేజినాయన బాల గురవయ్యా,మాలకొండమ్మ, అమ్మమ్మ అంకమ్మ, తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు వెంకటరత్నమ్మ, మేనత్త మామ సుజాత,తిరుపతయ్య, మేనమామలు అత్తలు, పిన్ని బాబాయిలు పెదనాన్న పెద్దమ్మలు, ఆశీస్సులతో వారి పిల్లలు స్నేహితులు, ప్రేమ వాత్సల్యాలతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తమ్ములు బాల ఆదిత్య విక్రమాదిత్య రాజ్ లు శుభాకాంక్షలు తెలిపారు.

# ఏ సీప్ సౌండ్స్ పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎస్సై సత్యవతి..

**రచయిత్రి ఫరీదా ను అభినందించిన ఎస్ఐ సత్యవతి..**

**డ్రగ్స్ మహమ్మారి పై పుస్తకం రచించిన మహమ్మద్ ఫరీదా..**



ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం, మార్చి 08(క్రైంకౌంటర్ డెస్క్):రచయిత్రిగా సమాజం పట్ల బాధ్యత వహిస్తూ డ్రగ్స్ మహమ్మారిపై పుస్తకం రచించడం అభినందనీయమని తెలిపారు ఇబ్రహీంపట్నం ఎస్సై సత్యవతి తెలిపారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రచయిత్రి మహమ్మద్ ఫరీదా రచించిన బుక్ ఆఫ్ ఏ సీప్ సౌండ్స్ పుస్తకాన్ని ఆదివారం ఆవిష్కరించారు ఇబ్రహీంపట్నం ఎస్సై సత్యవతి. ప్రస్తుత సమాజంపై ముఖ్యంగా యువతపై డ్రగ్స్ మరియు మద్యపానం చూపుతున్న ప్రభావాలను పుస్తకంలో ఆవిష్కరించారు. అదేవిధంగా డ్రగ్స్ వల్ల కుటుంబాలు ఏ విధంగా నష్టపోతున్నాయో, ముఖ్యంగా మహిళలు ఆవేదనను పరిశీలించి వాస్తవ రూపంలో అందించారు రచయిత్రి ఫరీదా. మహిళలు సమాజం పట్ల తమ వంతు బాధ్యత వహించాలని, ఫరీదా లాంటి మహిళలను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సై సత్యవతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కమిటీ సభ్యులు సిద్దిక ఆయేషా,సిపిఎం నాయకులు బాషా, నారాయణ,ముస్లిం మహిళలు తబస్సుం, మహమ్మద్ వహీదా, సుహానా తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో రాష్ట్రపతి వ్యాఖ్యలను బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని మమతా బెనర్జీ విరుచుకుపడ్డారు. రాష్ట్రపతి ఈవెంట్‌ను పశ్చిమబెంగాల్ ప్రభుత్వం సరిగా నిర్వహించలేకపోయిందంటూ బీజేపీ విమర్శించడాన్ని తప్పుపట్టారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇదే తరహా ఘటనలు జరిగినప్పుడు ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు.

రాష్ట్రం పాత్ర ఏమిటంటే..

నిర్వహణా లోపం జరిగి ఉంటే అది ప్రైవేటు నిర్వాహకులు, ఎయిర్ ఫోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వల్లేనని, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం వల్ల కాదని మమత వివరణ ఇచ్చారు. రాష్ట్రపతి కార్యాలయం పట్ల రాష్ట్రానికి సంపూర్ణమైన గౌరవం ఉందని, ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరలేదని చెప్పారు. జిల్లా యంత్రాంగం ఎలాంటి ప్రోటాకాల్ ఉల్లంఘనలకు పాల్పడలేదని చెప్పారు. బీజేపీనే సొంత పార్టీ ఎజెండాతో రాష్ట్రపతి హోదాను అగౌరవపరుస్తూ, దుర్వినియోగం చేస్తోందని తప్పుపట్టారు. ప్రోగ్రాం వివరాల గురించి రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ముందస్తు సమాచారం లేదని సీఎం తెలిపారు.

రాష్ట్రపతిపై విసుర్లు 'గిరిజనులపై దౌర్జన్యాలు జరుగుతుంటే మీరెందుకు నిరసన చెప్పలేదు? ఎంపీ, సీజీలో ఇవి జరిగినప్పుడు ఎందుకు నిరసన చెప్పలేకపోయారు? వాళ్ల కోసం మీరు ఎందుకు ఏమీ చేయలేకపోయారు. బీజేపీ కోసం రాజకీయాలు చేయవద్దు, చెయిర్‌ను దిగజార్చకండి' అని మమతాబెనర్జీ అన్నారు. ఏడాదికి ఒకసారి వస్తే ఆహ్వానించగలనని, ఎన్నికల సమయంలో వస్తే అది తనకు సాధ్యం కాదని రాష్ట్రపతి పర్యటనను ఉద్దేశించి అన్నారు.

క్రైం కౌంటర్
సినిమా

సోమవారం 09 మార్చి 2026



# ఆ విషయం పదే పదే చెప్పడం నాకు నచ్చదు.

పాన్ ఇండియా స్టార్ ఎన్టీఆర్ సినిమాలకు ఉండే క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. ట్రిపుల్ ఆర్, దేవర హిట్స్ తర్వాత తారక్ నటిస్తోన్న సినిమా డ్రాగన్. ( ప్రచారంలో ఉన్న పేరు). డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కన్నడ ముద్దుగుమ్మ రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తుంది. ఇదిలా ఉంటే.. చాలా కాలంగా మీడియాకు దూరంగా ఉంటున్న తారక్.. తాజాగా ఆదివారం బెంగుళూరులో ఓ ప్రైవేట్ ఆసుపత్రి ప్రారంభోత్సవ వేడుకకు వెళ్లారు. ఎన్టీఆర్ రాక గురించి తెలియడంతో భారీగా ఫ్యాన్స్ తరలొచ్చారు. దీంతో దాదాపు 5 కి.మీ వరకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఆసుపత్రి ప్రారంభోత్సవం అనంతరం తారక్ మాట్లాడుతూ.. మహిళలను ఎలా గౌరవించాలో పదే పదే చెప్పడం తనకు నచ్చదని.. ప్రతి పురుషుడు పుట్టుకతోనే ఆ సంస్కారంతో ఉండాలని అన్నారు.తన ఇద్దరు కొడుకులు అభయ్ రామ్, భార్గవ్ రామ్ ఇద్దరినీ మహిళలను గౌరవిస్తూ పెరిగేలా కచ్చితంగా చూసుకుంటానని అన్నారు. సినిమాల్లో కాకుండా బయటక కూడా ఎంతో హుందాగా వ్యవహరించే ఎన్టీఆర్, మహిళా భద్రత, గౌరవం గురించి ఇంత గొప్పగా మాట్లాడం పై ప్రశంసలు వస్తున్నాయి. అలాగే తన ఫ్యాన్స్ గురించి మాట్లాడుతూ జాగ్రత్తగా ఇంటికి వెళ్లాలని సూచించారు. తన కుటుంబంలో జరిగినట్లుగా ఎవరికీ జరగకూడదని అన్నారు. ఇంతలా తనకు ప్రేమ అందించిన ప్రజలకు ఆజన్మాంతం రుణపడి ఉంటానని అన్నారు.ఎన్టీఆర్ మాట్లాడుతూ.. “నా కోసం వచ్చిన అభిమాన సోదరులందరికీ ధన్యవాదాలు. మీ అందరికీ చెప్పేది ఒక్కటే. జాగ్రత్తగా ఇంటికి వెళ్లండి. మా ఇంట్లో జరిగిన దుర్ఘటన మీకెవరికీ జరగకూడదని కోరుకుంటున్నా. మీ ప్రేమకు రుణపడి ఉంటాను. మీ అందరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా” అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఎన్టీఆర్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.






# శాకాహారమా? మాంసాహారమా?

ముఖ్యంగా మన జీర్ణవ్యవస్థలో ఉండే కోట్లాది బ్యాక్టీరియా ఆరోగ్యానికి ఇది ఒక వరం అని గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు చెబుతున్నారు. ఆయనకు మాంసాహారం అంటే ప్రాణం, కానీ తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, అజీర్ణం వేధిస్తుంటాయి. ఆమె పూర్తి శాఖాహారిగా మారాలనుకుంది, కానీ సోషల్ గ్యాదరింగ్స్‌లో ఆ నియమాన్ని పాటించడం కష్టమై విడిచిపెట్టింది. వీరిద్దరి సమస్యకు పరిష్కారమే ‘ఫ్లెక్సిటేరియన్ డైట్’. ఇది కఠినమైన నియమాలు లేని, అత్యంత అనుకూలమైన ఆహార పద్ధతి. మన శరీరంలోని రోగనిరోధక శక్తిని, మెటబాలిజంను, చివరికి మన మూడ్‌ను కూడా ప్రభావితం చేసే ‘గట్ హెల్త్’ ను ఈ డైట్ ఎలా కాపాడుతుందో తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు.అసలు ‘ఫ్లెక్సిటేరియన్’ అంటే..

ఈ పదం ‘ఫ్లెక్సిబుల్’ మరియు ‘వెజిటేరియన్’ అనే రెండు పదాల కలయిక. అంటే, మీ ఆహారంలో ఎక్కువ భాగం మొక్కల నుండి వచ్చే వస్తువులు (కూరగాయలు, పండ్లు, ధాన్యాలు, గింజలు) ఉంటాయి. కానీ, అప్పుడప్పుడు పరిమితంగా మాంసం, చేపలు లేదా గుడ్లు తినడానికి కూడా అనుమతి ఉంటుంది. దీనివల్ల డైట్ చేస్తున్నామనే ఒత్తిడి లేకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

మన పొట్టలో ఉండే బ్యాక్టీరియాకు ‘ప్రీబయోటిక్ ఫైబర్’ ఇంధనం లాంటిది. ఫ్లెక్సిటేరియన్ డైట్‌లో పీచు పదార్థం ఎక్కువగా ఉండటం వల్ల, ఆ బ్యాక్టీరియా దానిని పులియబెట్టి ‘షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్స్’ (రాజఖీూం) ను ఉత్పత్తి చేస్తుంది. ఇవి ప్రేగుల లోపలి పొరను బలోపేతం చేసి, ఇన్ఫ్లమేషన్ (మంట)ను తగ్గిస్తాయి.

పూణేలోని సహ్యాద్రి హాస్పిటల్ కన్సల్టెంట్ డాక్టర్ కిరణ్ షిండే ప్రకారం, ఇది కేవలం ఒక ట్రెండ్ కాదు, మన జీర్ణవ్యవస్థకు అవసరమైన శాస్త్రీయ విధానం. భారతీయ సంప్రదాయ ఆహారాలైన పెరుగు, మజ్జిగ, పులియబెట్టిన అన్నం వంటివి ఈ డైట్‌కు పర్ఫెక్ట్‌గా సరిపోతాయి. ఇవి ప్రోబయోటిక్స్‌గా పనిచేసి పొట్టలో మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. బరువు తగ్గాలనుకునే వారు, జీర్ణ సమస్యలతో బాధపడేవారు ఈ విధానంలో మంచి ఫలితాలు చూస్తున్నారని నిపుణులు చెబుతున్నారు.

ఎలా పాటించాలి?

మీ భోజనంలో పప్పులు, తృణధాన్యాలు, ఆకుకూరలు ఎక్కువగా ఉండేలా చూసుకోండి. మాంసాహారాన్ని రోజూ కాకుండా, వారంలో ఒకటి రెండు సార్లు మాత్రమే తీసుకోండి. శాఖాహారం కదా అని ప్రాసెస్ చేసిన జంక్ ఫుడ్ తినకూడదు. ప్యాక్ చేసిన వెజిటేరియన్ స్నాక్స్ కంటే సహజమైన ఆహారానికే ప్రాధాన్యత ఇవ్వాలి.

మజ్జిగ, పండ్ల రసాలు (చక్కెర లేకుండా) తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది.

కఠినమైన నియమాలతో డైట్ చేసి మధ్యలోనే వదిలేయడం కంటే, శరీరానికి సరిపోయేలా మార్పులు చేసుకుంటూ సాగే ఈ ‘ఫ్లెక్సిటేరియన్’ జీవనశైలి ఎంతో ఉత్తమం. ఇది మీ గుండెకు, మెటబాలిజంకు మరియు ముఖ్యంగా మీ పొట్టకు ఎంతో మేలు చేస్తుంది.



# నల్ల బెల్లం లేదా పసుపు బెల్లం.

బెల్లం మన ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. భారతీయ వంటకాల్లో దీనిని ఎక్కువగా చక్కరకు బదులుగా వాడుతూ ఉంటారు. చక్కెరతో పోలిస్తే, ఇది తక్షణ శక్తిని అందించడంలో, ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరచడంలో, ఇతర వ్యాధులను తగ్గించడంలో ఇది ప్రభావవంతంగా పనిచేస్తుంది. దాని తీపి రుచితో, ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి, రక్త ప్రసరణను పెంచడానికి కూడా సహాయపడుతుంది. అయితే మార్కెట్లో అనేక బెల్లం రకాలు అందుబాటులో ఉంటాయి. అందులో ముఖ్యంగా నల్ల బెల్లం లేదా పసుపు బెల్లం మనకు ఎక్కువగా కనిపిస్తాయి. అవి భిన్నంగా కనిపించినప్పటికీ, తేడా వాటి రంగులో మాత్రమే కాదు, వాటి పోషక, స్వచ్ఛతలో కూడా ఉంటుంది. కాబట్టి, రెండు బెల్లం రకాల మధ్య తేడాలను తెలుసుకుందాంనల్ల బెల్లం ఎలా తయారు చేస్తారు?

నల్ల బెల్లం చెరకు రసం నుండి తయారవుతుంది. ఎటువంటి రసాయన ప్రాసెసింగ్ లేకుండా రసాన్ని ఘనీభవనం చేయడం ద్వారా దీనిని తయారు చేస్తారు. ఆ తరువాత రసాన్ని ముదురు గోధుమ రంగులోకి లేదా దాదాపు నల్లగా మారే వరకు ఒక బట్టీలో ఉడికిస్తారు. నల్ల బెల్లం తీపి మొలాసిస్‌ను కలిగి ఉంటుంది, ఇది చెరకు రసంలో లభించే చక్కెర పదార్థం, ఇది ఇనుము, కాల్షియం, పొటాషియం వంటి ఖనిజాలతో సమృద్ధిగా ఉంటుంది. అందుకే రక్తహీనత ఉన్నవారికి నల్ల బెల్లం ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది.

పసుపు బెల్లం ఎలా తయారు చేస్తారు? పసుపు బెల్లం తయారు చేసేటప్పుడు, హైడ్రోస్ అంటే సోడియం హైడ్రోసల్ఫైట్ వంటి రసాయనాలను తరచుగా చెరకు రసాన్ని స్పష్టం చేయడానికి ఉపయోగిస్తారు, తద్వారా దాని రంగు తేలికగా కనిపిస్తుంది. అలాగే ఆకృతి మృదువుగా కనిపిస్తుంది. పసుపు బెల్లం శుభ్రంగా, రుచికరంగా కనిపించవచ్చు, కానీ రసాయన ప్రాసెసింగ్ దాని ముఖ్యమైన ఖనిజాలను చాలావరకు నాశనం చేస్తుంది. దీన్ని తినడం వల్ల కొన్ని సందర్భాల్లో కడుపు సమస్యలను కూడా కలిగిస్తాయి.

ఏ బెల్లం తినాలి? ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, నల్ల బెల్లం సహజమైనది, పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది, చర్మ ఛాయను మెరుగుపరుస్తుంది. అలసట నుండి ఉపశమనం కలిగిస్తుంది. అయితే, నిపుణులు నల్ల బెల్లం సహజ చక్కెర రూపం కాబట్టి పరిమిత పరిమాణంలో తినాలని సిఫార్సు చేస్తున్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు దీనిని తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

# కారణం ఏంటో తెలిస్తే అవాక్కే..?

టీ20 వరల్డ్ కప్ 2026 సందర్భంగా టీమ్ ఇండియాకు సంబంధించిన ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. కోట్ల రూపాయలు సంపాదించే భారత క్రికెటర్లు ప్రాక్టీస్ సమయంలో కేవలం రూ. 10,000 కోసం పోటీ పడుతున్నారని సమాచారం. అయితే ఈ పోటీ డబ్బు కోసం కాదని, ఆటగాళ్లలో ఉత్తమ ఫీల్డింగ్ నైపుణ్యాలను పెంచేందుకు చేస్తున్న ప్రత్యేక ప్రయత్నమని తెలుస్తోంది.

సీనియర్ స్పోర్ట్స్ జర్నలిస్ట్ విమల్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం టీమ్ ఇండియా ఫీల్డింగ్ కోచ్ టీ.దిలీప్ ఆటగాళ్లను మెరుగైన ఫీల్డింగ్ చేయడానికి ప్రోత్సహించేందుకు రూ. 10,000 నుంచి రూ. 20,000 వరకు బహుమతిని ఇస్తారు. ప్రాక్టీస్ సమయంలో ఎవరు అత్యుత్తమ ఫీల్డింగ్ చేస్తారో వారికి ఈ ప్రైజ్ ఇస్తుంటారు.

భారత ఆటగాళ్లు ఇప్పటికే కోట్లలో సంపాదిస్తున్నప్పటికీ, ఈ చిన్న మొత్తానికి కూడా ఆసక్తిగా పోటీ పడతారు. కారణం డబ్బు కాదు, జట్టులో పోటీ భావన పెంచడం, ఫీల్డింగ్ స్థాయిని మెరుగుపరచడం.

టీ. దిలీప్ తన జీతం నుంచే ఈ ప్రైజ్ మనీ..

విమల్ కుమార్ తెలిపినట్టు ఫీల్డింగ్ కోచ్ టీ.దిలీప్ ఈ డబ్బును తన జీతం నుంచే ఇచ్చి, ఒక మూసివేసిన కవర్లో ఆటగాళ్లకు అందజేస్తారు. టీ20 వరల్డ్ కప్ 2026 సమయంలో ఈ బహుమతి ఇప్పటికే ఇషాన్ కిషన్‌కు లభించిందని సమాచారం.

టీమ్ ఇండియా ఫీల్డింగ్‌పై విమర్శలు..

అయితే టీ20 వరల్డ్ కప్ 2026లో టీమ్ ఇండియా ఫీల్డింగ్ ప్రదర్శన మాత్రం ఆశించిన స్థాయిలో లేదు. సెమీఫైనల్ మ్యాచ్ తప్ప మిగతా మ్యాచ్‌లలో ఫీల్డింగ్ బలహీనంగా కనిపించింది. ముఖ్యంగా ఈ టోర్నమెంట్‌లో అత్యధిక క్యాచ్‌లు వదిలిన జట్టుగా భారత్ నిలిచింది.




# వరుణ్ చక్రవర్తి ఫామ్‌పై ఆందోళన వద్దన్న కెప్టెన్ సూర్యకుమార్

టీ20 ప్రపంచకప్ ఫైనల్ పోరుకు ముందు మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఫామ్‌పై వస్తున్న ఆందోళనలను భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కొట్టిపారేశాడు. ఇంగ్లండ్‌తో జరిగిన సెమీఫైనల్లో వరుణ్ భారీగా పరుగులు సమర్పించుకున్నప్పటికీ, అతడి సత్తాపై తమకు పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేశాడు. న్యూజిలాండ్‌తో జరగనున్న టైటిల్ పోరుకు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో సూర్య మాట్లాడాడు.సెమీఫైనల్లో వరుణ్ చక్రవర్తి నాలుగు ఓవర్లలో 64 పరుగులు ఇచ్చి ఒక వికెట్ మాత్రమే తీశాడు. అంతకుముందు వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ 40 పరుగులు ఇచ్చాడు. దీనిపై సూర్య స్పందిస్తూ ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదు. ఇది టీమ్ గేమ్. జట్టు గెలిచినప్పుడు వ్యక్తిగత ప్రదర్శనల గురించి ఎక్కువగా ఆలోచించం. ప్రతి ఆటగాడికి ప్రతీరోజూ ఒకేలా ఉండదు. అతడు ప్రపంచ నంబర్ 1 బౌలర్, వరల్డ్ క్లాస్ బౌలర్. మ్యాచ్‌లు ఎలా గెలవాలో అతడికి బాగా తెలుసు. ఫైనల్లో అతడు కచ్చితంగా రాణిస్తాడు అని ధీమా వ్యక్తం చేశాడు.భారత బ్యాటర్లు ఆఫ్ స్పిన్‌కు ఇబ్బంది పడుతున్నారన్న విశ్లేషణలపైనా సూర్య స్పందించారు.మేం దాని గురించి పెద్దగా చర్చించలేదు. గత మ్యాచ్‌లో ఇషాన్, దూబే, తిలక్ వర్మ వంటి లెఫ్ట్ హ్యాండర్లు ఆఫ్ స్పిన్నర్‌ను సమర్థంగా ఎదుర్కొన్నారు. ఫైనల్లో ఎలాంటి బౌలింగ్ దాడి వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం అని తెలిపాడు.స్వదేశంలో ప్రపంచకప్ ఫైనల్‌కు కెప్టెన్‌గా వ్యవహరించడం చాలా ప్రత్యేకమైన అనుభూతి అని సూర్య అన్నాడు.ఒత్తిడి కచ్చితంగా ఉంటుంది. కానీ ఒత్తిడి లేకపోతే అందులో మజా ఉండదు. ఫైనల్ కోసం యావత్ భారతదేశం ఉత్సాహంగా ఎదురుచూస్తోంది. మేం సానుకూల దృక్పథంతో బరిలోకి దిగుతాం అని సూర్యకుమార్ యాదవ్ వివరించాడు.




Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No‘s: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In